RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

హైదరాబాద్ | సంపుటి : 17 | సంచిక : 8 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం,ఏప్రిల్21,2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుంది

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేక ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపణ
- మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని బండి సంజయ్ ఆగ్రహం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్20,(తెలంగాణ పత్రిక) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపించారు. మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని, వక్ఫ్ భూములతో ముస్లింలకు ఏం లాభం చేకూర్చారో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు.మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తుండడం పట్ల బండి సంజయ్ విమర్శనాస్త్రాలు సంధించారు. అకాల వర్షాలతో రైతులు కష్టాల్లో ఉంటే రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలా? అని మండిపడ్డారు. లక్ష కోట్లు తెస్తామని చెప్పడమే తప్ప ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు.

## అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలని.. వాటితో పార్టీకి సంబంధం లేదు

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

- అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ నేతలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ విమర్శలు

- సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల దాడి
- ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ బీజేపీ ఎంపీల వ్యాఖ్య..



ఏప్రిల్20,(తెలంగాణ పత్రిక) సుప్రీంకోర్టుపై బీజేపీ నేతల దాడి కొనసాగుతోంది. ఆ పార్టీ ఎంపీలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన సంచలన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. "న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాటిని సమర్థించడం కానీ, అంగీకరించడం కానీ చేయబోం. వారి వ్యాఖ్యలను పార్టీ పూర్తిగా ఖండిస్తోంది" అని నడ్డా ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిపారు. న్యాయ వ్యవస్థను బీజేపీ గౌరవిస్తుందని నడ్డా పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణంలో అది అంతర్గత భాగమని నడ్డా చెప్పారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటంలో అవి బలమైన పునాదులని వివరించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే శనివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటుతో పనేముందని, దానిని మూసుకోవడం మేలని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు.



## ఎవరిపై కేసులు నమోదు చేసినా భయపడేది లేదు

- ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ చార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లు పెట్టారన్న ఖర్గే
- బీజేపీ అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందన్న ఖర్గే

ఏప్రిల్20,(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జ్‌షీట్‌లో ఈడీ నమోదు చేసిన విషయం విదితమే. దీనిపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు.పార్టీ జనరల్ సెక్రటరీలు, ఇంచార్జీల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లను పేర్కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పెద్ద కుట్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఎవరి పేర్లు పెట్టినా తాము భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఛార్జ్‌షీట్‌లో పేర్లు నమోదు చేయడానికి రెండు, మూడు రోజుల ముందే నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేశారన్నారు.యంగ్ ఇండియన్ అనేది లాభార్జన సంస్థ కాదని ఆయన పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు



ఏప్రిల్20,(తెలంగాణ పత్రిక) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'మిత్రుడు, ఏపీ సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. ఏపీని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆయన అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీలో 3వేలకుపైగా ఉద్యోగాలు...

- త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం
- ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది
- మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఏప్రిల్20,(తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో భారీగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని. త్వరలోనే నోటిఫికేషన్ వేయడంతోపాటు సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి పొన్నం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. అంతేగాక, మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు.ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధమైందని మంత్రి పొన్నం తెలిపారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోసులు 11 సెకన్ ఆఫీసర్ (సివిల్) పోసులు 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉన్నాయని వివరించారు.ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లను క్యాలెండర్ ప్రకారం విడుదల చేయనున్నామని తెలిపారు. ఈ అవకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్
- పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్




ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు.

## ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయి..

- అందరూ సిద్ధంగా ఉండాలి
- - "కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వడంతో తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయింది
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్: ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయని.. అందరూ సిద్ధంగా ఉండాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్ రెడ్డి ఆయన సమక్షంలో భారాసలో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు."కాంగ్రెస్కు అవకాశం ఇవ్వడంతో తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయింది. సీఎం రేవంత్రెడ్డి మాటలన్నీ బోగస్.. 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించింది. ఎన్టీఎల్ పరిధిలో నిర్మాణాలున్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదు. గత ఎన్నికల్లో ఓటమి భారాని కంటే ప్రజలకే ఎక్కువ నష్టం కసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే" అని కేటీఆర్ అన్నారు..

## ఈ నెల 25న ఆకాశంలో అద్భుతం..



ఆకాశంలో అద్భుత దృశ్యం కనువిందు చేయనుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ నెల 25న తెల్లవారుజామున 4 గంటల నుంచి 5 గంటల మధ్య ఈ అద్భుతం చోటుచేసుకోనుందట. శుక్రుడు, శని గ్రహాలు చంద్రుడికి చేరువగా రావడంతో ఆకాశంలో స్మైలీ ఇమేజ్ ఏర్పడనుందని తెలిపారు. సూర్యోదయానికి ముందు మాత్రమే ఈ ఖగోళ అద్భుతాన్ని వీక్షించవచ్చని నాసా వెల్లడించింది. శుక్రుడు, శని గ్రహాలు ప్రకాశవంతంగా మెరుస్తాయని, దీంతో ఎలాంటి పరికరాల అవసరం లేకుండా నేరుగానే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చని చెప్పారు.టెలిస్కోప్, బైనాక్యులర్లతో చూస్తే మరింత క్లారిటీగా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ అద్భుత దృశ్యాన్ని హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్, గండిపేట సరస్సు, షామిర్ పేట, వరంగల్‌లో పాకాల సరస్సు లేదా భద్రకాళి ఆలయం ప్రాంతంలో వీక్షించవచ్చని అధికారులు చెబుతున్నారు.

## ఈనెల 26 నుండి మఠంపల్లి లో ఎద్దుల బండలాగు బలప్రదర్శన పోటీలు



మఠంపల్లి, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లిలో శుభవార్త దేవాలయం తిరునాళ్ల సందర్భంగా శుభోదయ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఈ నెల 26నుండి 29వరకు బండలాగు ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు శుభోదయ యువజన సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నాలుగు పండ్ల విభాగం లో మొదటి బహుమతి 40 వేలు కాగా 6పండ్ల విభాగంలో మొదటి బహుమతి 50 అని కేటగిరి విభాగాల వారీగా మొదటి బహుమతి 60 వేలు, రెండువ బహుమతి 50 వేలు, మూడవ బహుమతి 40వేలు, నాలుగవ బహుమతి 30వేలు గా నిర్ణఇంచినట్లు తెలిపారు. ఇట్టి పోటీలను రాష్ట్ర నీటి పారుదల, పౌరసరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్. పద్మావతి రెడ్డి, సి ఐ జి. చరమందరాజు, మఠంపల్లి ఎస్ ఐ పి. బాబు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## 22న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



చిట్యాల (తెలంగాణ పత్రిక): 22వ తేదీన భూభారతి 2025 రెవెన్యూ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు చిట్యాల తహసిల్దార్ హేమ తెలియజేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, కావున రైతుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలుంటే భూ భారతి ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు.

## రైతు కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ



మంగపేట,ఏప్రిల్, 20 (తెలంగాణ పత్రిక)మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు కుటుంబనీకి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల నాయకులు బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మృతుని కుటుంబానికి రూ. 40 వేల రూపాయిలు పంపించగా ఆ డబ్బులను మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో .రైతులు కుటుంబానికి 40వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి ,నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు ,కోరెం నర్సింహులు, ఆలే జనార్ధన్, నాలి సూర్యనారాయణ, యం డి అఫ్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, తదితరులు పాలుగోన్నారు

## సేవ గుణం అభినందనీయం. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో యశోద కన్వెన్షన్ నూ ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయాలని ఉద్దేశంతోనే చామల సోమిరెడ్డి తన తల్లి పేరు మీదుగా యశోద కన్వెన్షన్ చేపట్టి పేద ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగా కన్వెన్షన్ తీర్చిదిద్దాడని భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి, కుమ్మరి కుంట్ల రాజరత్నం,ఇమ్మడి దశరథ గుప్తా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమాలు...

## -మేడే స్ఫూర్తిని కొనసాగించాలి-మే 1 నుంచి 20 వరకు కార్మిక క్యాంపియన్-సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



పాలకుర్తి, ఏప్రిల్ 20(తెలంగాణ, పత్రిక):: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల రద్దు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆదివారం రెండవ రోజు కొనసాగాయి. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు పని గంటల భారాన్ని పెంచుతూ, కనీస వేతనాలను తగ్గిస్తూ, సమ్మె చేసే హక్కును, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులను తొలగించి చట్టాలను నిర్వీర్యం చేశారని ఆయన తెలిపారు. కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ వర్గం కోట్లకు పడగలెత్తుతూ ప్రభుత్వాలను శాసిస్తూ కార్యకవర్గంపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తుందని, పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మేడే అందించిన స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై పోరు బాట సాగించాలని, మే 1 నుంచి 20న జరిగే సార్వత్రిక సమ్మె వరకు కార్మిక వర్గ క్యాంపియన్ చేయాలని రమేష్ రాజా కోరారు. సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం కిందిస్థాయిలో కార్మిక వర్గాన్ని మేల్కొల్పేలా కార్యాచరణను తీసుకోవాలన్నారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, అనంతోజు రజిత, అక్కెనపల్లి యాదగిరి, మారేపల్లి మల్లేష్, ఖాజా మోహినుద్దీన్, ఇందూరు రాజయ్య, వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొల్చారం రైతు వేదికలో భూ భారతి చట్టం అమలు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ పత్రిక/కొల్చారం: ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కుల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్టీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారంలికాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్, డీ ఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి..!

## - గ్రామస్థాయి నాయకులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక):ఈనెల 27న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద భారీ బహిరంగ సభను రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట చిగురుమామిడి హుస్నాబాద్ తదితర మండలాల నాయకులతో మరియు గ్రామస్థాయి నాయకులతో ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు ఈ రజతోత్సవ సభకు గ్రామాల నుండి ప్రజలను లక్షలాదిగా తరలించాలని వారికి అన్ని రకాల సౌకర్యాలు సభా ప్రాంగణంలో కల్పించబడ్డాయని ఆయన కోరారు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ రజతోత్సవ సభలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నాయకులు కార్యకర్తలు ప్రజలను సమన్వయంతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ పునర్ వైభవానికి పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం లైన్స్ క్లబ్ తొలి మహిళా అధ్యక్షులుగా కమలా రాజశేఖర్

## శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్



భద్రాచలం ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక) గత కొన్ని సంవత్సరాలకు భద్రాచలం లైన్స్ క్లబ్ కు తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన పిన్నింటి కమల రాజశేఖర్ కు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కమలా రాజశేఖర్ దంపతులకు పూలదండలను మార్పించి శాలువాతో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమల రాజశేఖర్ భద్రాచలం పట్టణంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం, శివానంద ఆశ్రమంలో శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్న కమల రాజా శేఖర్ కి తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా సంతోషిస్తున్నామని అన్నారు. వారు అనేక స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఇప్పుడు లైన్స్ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా ఆనందదాయకమని వారికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ తరపున ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, సంఘం సలహాదారు శ్రీ మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, దీకొండ వెంకటేశ్వర్లు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాకుబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపల్లె రంగనాథ్



వర్ధన్నపేట, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి పర్వతగిరి మండలం అన్నారం యాకుబ్ షావలి దర్శనానికి వచ్చిన సందర్భంగా రేపల్లె రంగనాథ్ ని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ శాలువాతో సత్కరించి, దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ భూక్య విజేందర్, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్, అఖిల్, పృధ్వి, చీకటి రాజేష్, అఖిల్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంఆర్సి డిగ్రీ కాలేజీలో కిడ్నీ సమస్యలపై అవగాహన





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరునాగారం డిగ్రీ ఉమెన్స్ పీఎంఆర్సి కాలేజీలో కిడ్నీ కి సంబంధించిన వ్యాధులు ఇలా వస్తాయి వాటిని మనం ఎలా చూసుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఏలాంటి నీరు తీసుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు.కిడ్నీ వ్యాధులు రాకుండా పండ్లు, నీరు ఎక్కువగా టీజనుకోవాలని, ప్రతి ఫోజు ఎక్ససైజ్ బిపి షుగర్ కంట్రోల్ వ్యవస్థలో ఉంచుకుంటూ ప్రతి ఒక్కరు ఆహారం మంచినీరు, శుభ్రమైనదిగా ఉండాలి అలాగే ఆహారం, నీరుతో పాటు ప్రతిరోజు కాఫ్ కవర్ వాకింగ్ చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం మనం కిడ్నీకి సంబంధించిన టెస్టులు చేసుకోవాలని అన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో కిడ్నీలు కూడా అంతే అవసరమని వారు అన్నారు.

## యశోద కన్వెన్షన్ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో యశోద కన్వె న్షన్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి ప్రారంభించారు.యశోద కన్వెన్షన్ యజమానులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు



సదాశివపేట,ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక ) అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా అగ్నిమాపక వారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివపేట తరపున 14 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు అగ్నిమాపక అవగాహన సదస్సులు విద్యాసంస్థలలో, పరిశ్రమలలో, గోడౌన్స్ లో, ఆసుపత్రులలో, పెట్రోల్ పంప్స్, డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ లో వారం రోజులపాటు నిర్వహించడం జరిగిందన్నారు. 20 ఏప్రిల్ 20 25 రోజు ముగింపు ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చేపట్టి అనంతరం ప్రథమ బహుమతి సయ్యద్ రఫీ అహ్మద్, సెంట్ మేరీస్ హై స్కూల్ ద్వితీయ బహుమతి షేక్ అబ్దుల్, ముజామిల్, అయేషా, సిద్దిక, ఇక్ర గ్రూప్ ఆఫ్ స్కూల్, తృతీయ బహుమతి అప్స అమ్రీన్ గెలుపొందడం జరిగింది. గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రవికుమార్, నవీన్ గౌడ్ రాజ్ కుమార్ శ్రీశైలం పాల్గొన్నారు.

## వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో సుహాసిని పూజ

సదాశివపేట,ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక ) సదాశివపేటలోని శ్రీ వాసవి కన్యాక పరమేశ్వర ఆలయంలో ప్రతినెల మూడవ ఆదివారం నిర్వహించే సువాసిని పూజా కార్యక్రమంలో భాగంగా నేడు డిదిగే శంకర్ గుప్త కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నాగేష్ గారు సన్మానించడం జరిగింది. అనంతరం మహా ప్రసాదం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోడూరు అంజయ్య, వైశ్య సంఘం అధ్యక్షులు మా శెట్టి ప్రకాశం, ఆలయ సంఘం అధ్యక్షులు సాయి రాజ్, సభ్యులు శ్రీనివాస్, శంకర్,మల్లేశం, వంశీ,సుధాకర్,రాజయ్య, బిక్షపతి, వినోద్, రమేష్,కంది కృష్ణ,తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## పేదరికాన్ని గణించడం ఇలానా?

పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తున్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా.ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు.

# సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ని చూస్తే మోడీకి గుండెల్లో దడ పుట్టింది

## తోట దేవి ప్రసన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

కొత్తగూడెంటౌన్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక) అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ పిలుపుమేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై బిజెపి కక్షపూరిత రాజకీయా వేధింపులలో భాగంగా వారి పేర్లను చార్జి షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ తలపెట్టిన కార్యక్రమానికి నల్ల దుస్తులు ధరించి ప్లక్కాట్స్ పట్టుకొని మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు కార్యకర్తలు నిరసన ప్రదర్శన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ కోటర్ అయిన 3 టౌన్ సెంటర్ నుంచి అంబేద్కర్ స్టాచ్ వరకు విజయవంతం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ భయం భయం భయం లోపల వెన్ను లోపల వణుకు పుట్టి పైకి మాత్రమే గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న బిజెపి నాయకులు మోడీ సర్కార్ మా రాహుల్ గాంధీ అంటే భయపడుతున్నారురాహుల్ గాంధీ కి పెరుగుతున్నటువంటి ఆదరణ చూసిభయపడుతున్నారు అది చూసి ఓర్వలేకనే అక్రమకేసులుతెరమీదకి తీసుకువచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన ఎస్ సి వర్గీకరణ విధానాన్ని అలాగే దేశం మొత్తం జరగాలని డిమాండు చేసిన రాహుల్ గాంధీఅంటే మోడీ అమిత్ షా కు భయం పట్టుకుంది గుజరాత్ లో రాహుల్ గాంధీ అడుగుపెట్టంగానే భయం పట్టుకుంది మోడీకి అమిత్ షాకు బీహార్ లో గుజరాత్ లో ఓడిపోతామనే భయం పట్టుకుంది త్వరలోనే గుజరాత్‌కి వస్తా కాసుకో నరేంద్ర మోడీ అన్న రాహుల్ గాంధీ గారి సవాలుకు భయ పడుతున్నటువంటి మోడీ అమిత్ షా దేశవ్యాప్తంగా ఈవీఎం మిషన్స్ కాదు బ్యాలెట్ పేపర్లు కావాలన్నా ఏఐసీసీ ప్లీనరీ నిర్ణయానికిబిజెపిభయపడుతుంది

**దేశంలో ధరల పెరుగుదల**

**తగ్గుతున్న రూపాయి విలువ**

నిరుద్యోగం తదితర సమస్యల పైన నిలదీసినందుకు కేంద్రం భయపడి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులను టార్గెట్ చేశారు.మోడీ అమిత్ షా డైవర్షన్ లోనే రాహుల్ గాంధీ పైన సోనియా గాంధీ చార్జిషీట్ దాకలైంది మోడీ దేశ సంపన్న సంపదను ఆదానికి అంబానికి కట్టబెడితే తప్పులేదు గాని అది తప్పు అన్న వారి పైన కేసులు పెడతారా ఈ దేశ సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నటువంటి రాహుల్ గాంధీ గారి పైన సోనియా

**గాంధీ గారి పైన కేసులు పెడతారా**

ఇంకిత జ్ఞానం లేనటువంటి బిజెపి నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ సొంత పత్రిక నేషనల్ హెరాల్డ్ సొంత పత్రికకు రుణమిస్తే తప్పేముంది

దానికోసం మనీ లాండరింగ్ కేసు పెడతారా నెహ్రూ మరి కొంతమంది స్వతంత్రసమరయోధులుస్థాపించినటువంటి పత్రికే నేషనల్ హెరాల్డ్ అప్పుడున్నటువంటి పరిస్థితుల బ్రిటీష్ వారి పైన వారి అరాచకాల పైన గొంతు విప్పి వారు ధైర్యంగా చెప్పడానికే నేషనల్ హె రాల్డ్ పత్రికల స్థాపించడం జరిగింది. చందాలు చేసి పత్రిక లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు కరెంటు బిల్లులు కడితే మనీ లాండరింగ్ కేసు పెడతారా మీరు పెట్టినటువంటి కేసులో పస లేదు ప్రజల చూపులు మరలించడానికి అక్రమ అవినీతి కేసులు పెట్టడం జరిగింది రాహుల్ గాంధీ దేశంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల సామాజిక




న్యాయం కోసం చివరి వరకు పోరాడుతా అంటే మోడీ గుండెల్లో దడ పుట్టింది స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి ఈడీలను సిబిఐ లను కూడా స్వార్థానికి చేతిలో పెట్టుకుని దుర్వినియోగం చేస్తూ విపక్షాలు గొంతు ఎత్తితే అక్రమ కేసులు పెట్టడంలోతలపండిపోయినటువంటి బిజెపి నాయకులారా పసలేని కేసులు పెట్టినంత మాత్రాన ఏమి కాదు మీ కేసులకు ఇక్కడ ఎవరు భయపడతారు.ప్రజా సౌమ్యాన్ని కూనిచేయాలనుకుంటున్నటువంటి మీ ఆటలిక సాగవు.గాంధీ కుటుంబము ఎలాంటి ఆక్రమ కేసులకు భయపడే వాళ్ళు కాదు వారే వాళ్ళ ఆస్తులను జాతికి అంకితంఇచ్చారు ఇదిజగమెరిగినటువంటి సత్యం.తొందరపడకు సుందర వదన అన్నట్టు బిజెపి నాయకుల్లారా మీడిసిపడకండి ముందరున్నది ముసళ్ల పండగ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్ ను కోరుకుంటున్నారు జాగ్రత్త. జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న 1. జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బండ్ల రజిని. 1.జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి 2. జిల్లా కార్యదర్శి పందాల.సరిత.3. బోడ దివ్య.బ్లాక్ అధ్యక్షులు 1. బర్ల నాగమణి 2. బూరుగుపల్లి పద్మశ్రీ 3. సున్నం లక్ష్మి4. కమలమ్మ. మండల అధ్యక్షులు 1. కూరపాటి సౌజన్య2. బుక్యా సుగుణ3. స్వరూప టౌన్ ప్రెసిడెంట్ 4. గుర్రం జయసుధ 5. మచ్చల పార్వతి.6. బడుగు కృష్ణవేణి.7. ప్రియాంక 8. గుర్రం సుశీల 9. రాజేశ్వరి 10. విద్య 11. విజయ లక్ష్మి 12. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తమ తీరు మార్చుకోవాలి

## - గోండ్వానాలిసంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20 ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరించకుండా, ఏజెన్సీలో ఉన్న ప్రత్యేక చట్టాలను గౌరవిస్తూ, ఆదివాసీల అభివృద్ధి కోసం, నిరంతరం పాటుపడాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో జరిగిన జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాయి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, అభివృద్ధి పథకాలు మారినా, ఏజెన్సీలోని ఆదివాసీల బ్రతుకులు మారడం లేదని, ఏజెన్సీ చట్టాల ఉల్లంఘన ఆగడం లేదని ఆవేదన చెందారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కుతో చట్టసభలకు ఎన్నిక అవుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు గిరిజనేతరుల కొమ్ముగాస్తూ, ఆదివాసి గూడేల అభివృద్ధికి సైంధవుల్లా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధుల మాయమాటలకు ఆదివాసీలు మోసపోతూనే ఉన్నారని అన్నారు. ఏజెన్సీలోని ప్రత్యేక చట్టాల అమలుకు, ప్రభుత్వ పథకాల పంపిణీలో, ఆదివాసీల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల, 1/70, ఎల్ టి ఆర్ లాంటి ప్రత్యేక చట్టాలు



నీరు గారి పోతున్నాయని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సి వస్తుందంటే, పాలకుల, ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్య ధోరణి వళ్ళనే అని మండిపడ్డారు. పాలకులు వస్తుంటారు, పోతుంటారు, ఉద్యోగులు మాత్రం ఆత్మస్తుతి పరినిందలా వ్యవహరించకుండా, ఆత్మ సాక్షిగా, ఆదివాసీల అభివృద్ధికి, చట్టాల అమలుకు కట్టబడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అందించిన హక్కులకోసం, మన్యం బిడ్డల అభివృద్ధి కోసం, గోండ్వానా సంక్షేమ పరిషత్ నిరంతరం విశ్రమించకుండా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాపు చంటి,నరేష్ పాల్గొన్నారు.

# గులాబీ జాతరకు గ్రామ గ్రామాన భారీగా తరలాలి

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్



చిట్యాల, ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక ): ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కోరారు. ఈసందర్భం గా మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని నాటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు పాటు పడుతున్నట్లు,రాష్ట్ర సాధన కోసం పదువులను లెక్కచేయలేదని, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించినట్లు గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే నెంబర్వన్గా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. అనంతరం ఈనెల 27 రోజున రజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదా..

## - ఎండాకాలం మంచినీటి బాధలు కనబడట్లేదా..- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు- ప్రజా సమస్యలపై బస్తీల్లో సిపిఎం నిరసన



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక) మున్సిపల్ అధికారులకు పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ఆరోపించారు. పాత కొత్తగూడెం మూడు నాలుగు వార్డులు, ప్రగతినగర్ పద్దెనిమిది, పందొమ్మిదవ వార్డులలో మంచినీటి సమస్య, డ్రైనేజీ మరియు స్థానిక సమస్యలు పరిష్కరించాలని స్థానిక బస్తీలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ కనీసం ఎండాకాలం కూడా మంచినీళ్ళు అందించే స్థితిలో లేరని విమర్శించారు. సిపిఎం కొత్తగూడెం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామని ఈ సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయనీ తెలియజేశారు. ఎండాకాలం ప్రజలకు మంచినీటి కష్టాలు ఎక్కువయ్యాయనీ,కిన్నెరసాని నీరు పదిహేను రోజులకొకసారి చుట్టం చూపున వస్తుందనీ గతంలో వేసిన మిషన్ భగీరథ పంపుల నుండి చుక్క నీరు రాక మంచినీళ్ళ కోసం మహిళలు పడే బాధలు చూసి గుండె చలించిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు తీసుకొని తూతూ మంత్రంగా వార్డు సభలు పెట్టి అర్హుల జాబితా ప్రకటించారు.కానీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణం ఇంకా ప్రారంభించలేదనీ ఆరోపించారు. కొత్తగా వితంతు వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయడం లేదు అలాగే కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల పేరు ప్రకటించారు తప్ప వారికి కార్డు ఇవ్వలేదు రేషన్ షాపులో బియ్యం కూడా పోయట్లేదనీ అన్నారు. మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లపై పెట్టిన శ్రద్ధ మున్సిపాలిటీ అభివృద్ధిపై పెట్టడం లేదనీ విమర్శించారు. దీనికి తోడు ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక కౌన్సిలర్లు కూడా వార్డుల అభివృద్ధిని గాలికి వదిలేసారనీ ఆరోపించారు.

మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజల దాహార్తిని తీర్చాలని,ప్రతిరోజు కిన్నెరసాని నీళ్లు ఇవ్వాలని,ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజలను కలుపుకొని భవిష్యత్ లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు ఆలేటి శ్రీను నాగకృష్ణ నాయకులు దుర్గమ్మ శైలజ వంశి ముత్తేష్ చాంద్ జ్యోతి రమేష్ శారద భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



ధర్మసాగర్ ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ వరంగల్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ మెంబర్ పుట్ట రజనీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాపురంలోని కరుణాలయ ఎయిడ్స్ హాస్పిటల్ లో ఉన్న పిల్లలకి మధ్యాహ్నం భోజనం బిస్కెట్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ నిత్య కృషీవలుడు పరిణతి చెందిన రాజనీతిజ్ఞుడు తెలుగు జాతి గర్వించే నాయకుడు అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఫాదర్ అలెక్స్ టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బత్తిని ఎల్లయ్య గౌడ్ మేకల రమేష్ ఆరూరి రాజు కొట్టే దామోదర్ సిస్టర్స్ ఫాదర్స్ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా అన్నదానం

మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 20, (తెలంగాణ పత్రిక):ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్, వేమూరి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అబిమాన నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అబివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు సామాజిక సేవలో ముందు ఉన్నారని ఇప్పటికే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందిస్తున్నారని తెలిపారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తూ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రాజకీయాలు అంటే అదికార దర్పం కోసం కాకుండా సామాజిక సేవలో ముందున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని భవిష్యత్ లో తెలుగు దేశం పార్టీ తెలంగాణ లో క్రియా శీలక పాత్ర పోషించే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలకు సుపరిపాలన తెలుగు దేశం తోనే సాధ్యమని క్రమశిక్షణకు మారు పేరు తెలుగు దేశం, ఇతర పార్టీలలలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిరిగి సొంత గూటికి రావాలని తెలంగాణకు ముఖ ద్వారమైన కోదాడ నుంచే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల గోపాల్ రావు, కొండ పావులూరి వెంకటేశ్వరరావు, అమరవరపు శ్రీమన్నారాయణ, బిజేపి నాయకులు జల్లా జనార్దన్ రావు, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాల పంపిణీ

మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక ):మునగాల మండలం కలకోవగ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలకోవ గ్రామవాసి చిర్రా గోపరాజు ఎస్సై (హైదరాబాద్) పాల్గొని అంబేద్కర్ చిత్రపటాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో చదువుకోవాలని, యువత ఇంటర్, డిగ్రీ, మధ్యలోనే చదువులను ముగించడం వలన యువత పెడదారి పట్టే మార్గం ఉన్నదని, ప్రతి ఒక్కరు కూడా చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, మాజీఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య, బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు, స్వెరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, కుడుముల వెంకటేశ్వర్లు, పాతకోట్ల లింగయ్య, మునగలేటి తిరపయ్య, కుడుముల బిక్షం, మునగలేటి శ్రావణ్, మునగలేటి విగ్నేష్, మునగలేటి వెంకటేష్, కుంబజడ వీరస్వామి, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు
# జన్మదినం సందర్భంగా అన్నదానం





ధర్మసాగర్ ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక): ఆదివారంతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫాతిమా నగర్ లోని హౌస్ ఆఫ్ జాయ్ అనాధాశ్రమంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భైరపాక ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఐటి సృష్టికర్త తెలుగుజాతి వైభవాన్ని విశ్వ వ్యాప్తి చేసిన గ్లోబల్ లీడర్ సంక్షేమమనే ఆయుధంతో సంక్షోభానికి వెన్నులో వణుకు పుట్టించే దార్శానికుడు రెండు తెలుగు రాష్ట్ర లా ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఎల్లప్పుడూ విద్యాఉద్యోగం వైద్య ఆర్థిక రాజకీయ రంగాలలో రాణించాలని తప్పించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని ఆయన ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇచ్చి కాపాడాలని ప్రజలకు ఎక్కువ గా సేవ చేసే అవకాశాన్ని ఆ భగవంతుడు ఆయనకు కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫ్ జాయ్ బ్రదర్స్ సిహెచ్ సురేష్ ఎం.శ్రీనివాస్ మౌనిక రమేష్ వెంకటేష్ రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి
# కేసీఆర్ పదేళ్ల పాలనలో స్వర్ణయుగం

**- తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్- భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే- రజతోత్సవ సభ సంబురాలు అంబారాన్ని అంటాలి.- బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.- బిఆర్ఎస్ నాయకులతో కలసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన నాయకులు**

నర్సంపేట ఏప్రిల్ (తెలంగాణ పత్రిక):దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో శనివారం రోజు జరిగిన సన్నకా సమావేశం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు సుఖినె రాజేశ్వరరావు మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు మాట్లాడుతూ...ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బి ఆర్ఎస్ పార్టీది , మన చైతన్యం అలంటింది. ఈరోజు నుండి గ్రామం లో ప్రతి ఇంటింటికి వెళ్లి బి ఆర్ఎస్ చేసిన పనులపై పార్టీ కార్యకర్తలు వివరించాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వ తోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుంది అని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు, ఇవాళ గెలిచిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి 10 రెట్లు ఎక్కువ గ్రామాల్లో పనిచేశారని... ఇది మనం అనడం లేదు అధికార పార్టీ వాళ్లు అంటున్నారని అన్నారు....... మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో250 పడకల దవాఖానాగా అప్ గ్రేడ్ చేయటం జరిగింది.. డయాలసిస్ సెంటర్,రక్తనిల్వల కోసం బ్లడ్ బ్యాంక్ కరోనా కష్ట కాలంలో పెద్ది పిలుపుతో రాష్ట్రానికే నర్సంపేట రక్తదాతగా నిలిచింది.. పెద్ది చొరవతో నర్సంపేటలో అంతర్గత బీటీ రోడ్లు, సిసి రోడ్లు, మిషన్ భగీరథ పథకం, ద్వారా ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కి దక్కుతుందని కొనియాడారు..........ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య మాట్లాడుతూ 6 గ్యారంటీలు..420 హామీలు..100 రోజుల్లో అమలు చేస్తమన్నరు..మీవి 420 హామీలు కాదు. 420 అబద్దాలు.. ప్రజలకు క్షమాపణ చెప్పండి..ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రజలు,బీఆర్ఎస్ మీ వెంట



పడుతూనే ఉంటది..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేయాలని ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని . ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మన గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ సుకినె రాజేశ్వరరావు, నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మందపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగేందర్, మాజీ ఎంపిటీసీ రంపిస సోనీ రతన్ , గ్రామ పార్టీ అధ్యక్షులు నీరటి మురళి, ఉపాధ్యక్షులు జిగిరి చేరాలు, యూత్ అధ్యక్షులు జన్ను మనోజ్, యూత్ ఉపాధ్యక్షులు యాట నరేష్ , పార్టీ సీనియర్ నాయకులు సొల్లేటి కొమరారెడ్డి, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మదీనా మస్జిద్ కమిటీ
# ఆధ్వర్యంలోఘనంగా ఈద్ మిలాప్




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల రామవరం 14వ నెంబర్ ప్రాంతం నందున్న మదీనా మస్జిద్ ప్రాంగణంలో ఉస్మాన్ పాషా అధ్యక్షతన రామవరం లోని అన్ని వర్గాల ప్రముఖులందరిని ఆహ్వానించి కులమతాలకు అతీతంగా ఘనంగా ఈద్ ముబారక్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలోసీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 8 వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య , మాదిగ సంఘం అధ్యక్షులు కొయ్యడ వెంకన్న , చిన్న వ్యాపారస్తుల సంఘం, మరియు అభ్యుదయ కవి సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు తూముల శ్రీనివాస్, ,కనుకుంట్ల శ్రీనివాస్ ,మైనార్టీ జిల్లా నాయకులు జానీ పాషా , ఎం ఆర్ పీ ఎస్ నాయకులు హరిబాబు , కుమార్ , ఐఎంఏ జిల్లా నాయకులు చాంద్ పాషా ,పాత్రికేయ మిత్రులు ఉమాకాంత్ , రవి వర్మ పాల్గొని ప్రసంగించారు. ఈద్ మీలాప్ కార్యక్రమంతో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే వేదిక పై రావడం సంతోషదాయకం అని భిన్నత్వం లో ఏకత్వానికి ఇలాంటి కార్యక్రమాలు పునాది అని పలువురు అన్నారు.హిందూ ముస్లిం క్రిస్టియన్ లు అని తేడా లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మెలగాలని రానున్న రోజుల్లో యువతకు ఆదర్శంగా నిలవాలని పలువురు అన్నారు. మతతత్వ మతోన్మాద శక్తుల నుండి యువతను కాపాడుకోవాలని ,సర్వమత సౌభ్రాతృత్వాన్ని సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు పునాదులు అని పలువురు అన్నారు.ఈ కార్యక్రమం లో మస్జిద్ ప్రధాన కార్యదర్శి అంకుష్, మైనార్టీ నాయకులు జమీల్ , జావేద్ మొహమ్మద్, యాకూబ్ పాషా,ఆలిం , ఖాజా, గౌస్, సయ్యద్ యాకూబ్, అలి,నాయకులు బొంకూరు పోషం ,శనిగరపు కుమార్, జంగం కృష్ణ, మదనయ్య పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20 ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ 4వ, మహాసభల పోస్టర్ ను రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి జెల్ల బాహూపేట వెంకటయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగంలు ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న, నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు.కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాని రద్దు చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షల మంది నిర్మాణ కార్మికులైన తాపీ ఇటుక రాయి కంకర సెంట్రింగ్ రాడ్ బెండింగ్ ప్లంబర్ ఎలక్ట్రిషన్ వడ్రంగి కాంక్రీట్ మిక్సింగ్ పెయింటర్స్ మార్బుల్ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ 21,22 తేదీలలో శంషాబాద్‌లో జరుగు మహాసభలకు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నీల నరసింహులు, కర్రె బాలరాజు, దేవి మల్లేశం, నీల జాంగిర్ పాల్గొన్నారు.

## సిపిఐ మాజీ ఎంపీ, గని కార్మిక నేత
# టిబి విఠల్ రావు తనయుడు రాకేష్ మృతి

**- ఘన నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు- కొత్తగూడెం నుంచి మృతదేహాన్ని హైద్రాబాద్కు తరలింపు -విఠల్ రావు కుటుంబానికి అండగా ఉంటాం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక):సిపిఐ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, తొలితరం కమ్యూనిస్టు, దివంగత నేత టి బి విఠల్ రావు తనయుడు, కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీకి చెందిన టిబి రాకేష్ (60) అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. తన ఇద్దరు చెల్లెలు ప్రతిమ, అరుణతో మృతుడు రాకేష్ రైటర్ బస్తీలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. రాకేష్ మృతదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు హైదరాబాద్లోని చిలకలగూడలో ఉంటున్న విఠల్ రావు రెండో కుమారుడు గణేష్ గృహానికి రాకేష్ మృత దేహాన్ని అంత్యక్రియలు జరిపేందుకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు రాకేష్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె స్వామి, వి మహేందర్, అయ్యాలం, ఆర్ శేఖర్ , ఇన్సాఫ్ భద్రాద్రి జిల్లా నాయకులు ఎస్ కె ముక్తియార్ తదితరులు మృతదేహంపై పార్టీ జెండాని, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు, అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా, ఏఐటీయూసీ నేతగా ప్రజలకు, కార్మికవర్గానికి విఠల్ రావు యెనలేని సేవలు అందించారని, పార్లమెంటు సభ్యునిగా బొగ్గుగని కార్మికులకు బోనస్ (పిఎల్ఆర్) చట్టాన్ని విఠల్ రావు సాధించిపెట్టారని తెలిపారు. యూనియన్కు, పార్టీకి సేవలందించిన విఠల్ రావు కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు.

# మీనాక్షి నటరాజన్ కి ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగింది

**కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఆర్ఎస్ఎస్ బాటలో నడవాలని చెప్పినందుకు ధన్యవాదాలుబిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



వర్ధన్నపేట, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక):నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరుక్కున్న కాంగ్రెస్ అగ్ర నాయకులు అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈ డి విచారిస్తున్న సమయంలో ఈడిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎలాగైతే పనిచేస్తున్నారో ఆ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం ఆర్ఎస్ఎస్ గొప్పతనాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పనితనాన్ని ఆమె ఒప్పుకున్నట్టు అయిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ జిల్లా మండల అధ్యక్షులు కిందిస్థాయి నాయకులు కార్యకర్తలను వేసవి కాలంలో ఆర్ఎస్ఎస్ నిర్వహించబోయే ప్రాథమిక శిక్ష వర్గ కార్యక్రమానికి పంపిస్తే వారందరికీ దేశం కోసం ధర్మం కోసం ఎలా పని చేయాలో ఆర్ఎస్ఎస్ ప్రచారకర్తలు వారికి నేర్పిస్తారని ఆ విధంగానైనా దేశం కోసం ధర్మం కోసం ఏ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు నేర్చు కుంటారని దీని వల్ల దేశానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించే శిక్షణ తరగతుల్లో పాల్గొనడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో ఈ విధంగానైనా దేశభక్తి పెరిగి కొంతమంది దేశాన్ని నాశనం చేయాలనే ఆలోచనతో ఉన్న వారిని సమాజం నుంచి దూరం పెట్టి దేశభక్తి ఉన్నవారిని దేశభక్తులుగా మార్చి దేశం కోసం పనిచేసే విధంగా మార్చడానికి వీలు కలుగుతుందని ఇటువంటి మార్పు తేవడం కోసం కృషి చేస్తున్న మీనాక్షి నటరాజన్ ఇప్పటికైనా కార్యకర్తలు అందరిని శిక్షణ కోసం పంపాలని వీలైతే మీనాక్షి నటరాజన్ గారు కూడా శిక్ష వర్గ లో పాల్గొని తనతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకులను పాలుపంచుకునే విధంగా పనిచేసి వారిలో దేశభక్తి పెంపొందించడానికి పాటుపడాలని మీనాక్షి నటరాజన్ కి హితవు పలికారు.

# సర్వేలు.. ఎంక్వైరీలతోనే సరిపెడతారా?



మంచిర్యాల:నస్పూర్ మున్సిపాలిటీలోని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాల లెక్కలు తేలడం లేదు. ఈ విషయమై ఫిర్యాదులు వెల్లువెత్తగా, అనేకసార్లు సర్వేలు చేసిన అధికారులు ఇప్పటికీ స్పష్టతకు రాకపోవడమేమిటన్నది అంతుబట్టడం లేదు. టీఎన్జీవోలు, ప్రజాసంఘాల నాయకులు వినతుల మేరకు గత కలెక్టర్లు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్ఏ), రాష్ట్ర ఎన్నికల కమిషనర్.. ఇలా ఎందరో ఉన్నతాధికారులు ఈ భూములపై సర్వేలు చేయించారు. సర్వేలు చేసిన ప్రతిసారి ఆ రిపోర్టులు సీసీఎల్ఏకు, కలెక్టర్లకు అందజేశారు. ఇప్పుడున్న కలెక్టర్ సైతం వచ్చీరాగానే కలెక్టరేట్ సమీపంలోని సర్వే నంబర్ 42తో పాటు టీఎన్జీవో భూములపై సర్వే చేయించారు. ఆ రిపోర్టు సైతం సార్‌కు అందింది. ఇవన్నీ జరిగాక.. ఇటీవల రిటైర్డ్ టీఎన్జీవోలు ఈ ప్లాట్ల కేటాయింపుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ సీసీఎల్ఏకు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎల్ఏ మరోసారి టీఎన్జీవో భూములపై ఎంక్వైరీకి ఆదేశించింది. కలెక్టర్ ఆ బాధ్యతలను డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ ఆఫీసర్(డీసీవో) సంజీవరెడ్డికి అప్పగించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది. ఇలా ఇప్పటికే ఎన్నోసార్లు సర్వేలు జరిగినా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలోని అక్రమాల లెక్కలు మాత్రం బయటికి రాలేదు. సీసీఎల్ఏకు ఇచ్చిన సర్వే రిపోర్టులు, గత కలెక్టర్లు, ప్రస్తుత కలెక్టర్‌కు ఇచ్చిన సర్వే రిపోర్ట్‌లన్నీ బుట్టదాఖలయ్యాయి. టీఎన్జీవో భూములపై ఓ సామాజిక కార్యకర్త 1–11–2023న రెవెన్యూ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి ఆ ఫిర్యాదు అదే నెల 7న సీసీఎల్ఏకు వచ్చింది. దాన్ని సీసీఎల్ఏ కలెక్టర్‌కు 17న పంపించింది. దీనిపై సర్వే చేయాలంటూ కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించగా, ఆయన జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆరుగురు సర్వేయర్లతో సర్వే చేయించారు. పూర్తి నివేదికను సర్వేయర్లు ఆర్డీవోకు అప్పగించారు. టీఎన్జీవోల 119 హౌస్‌సైట్స్, వాటి ప్రస్తుత స్టేటస్, లే–అవుట్ స్కెచ్ మ్యాప్ మొత్తం రిపోర్టు కలెక్టర్‌కు అందజేశారు. రెండోసారి అదే సామాజిక కార్యకర్త వారం వ్యవధిలోనే మంచిర్యాల జిల్లాలోని కొందరు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే నంబర్ 42లో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ 6, 2023లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి సీసీఎల్ఏ ద్వారా కలెక్టర్‌కు ఎంక్వైరీ చేయమని మరోసారి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఆర్డీవో స్థాయిలో సర్వే చేసిన రిపోర్ట్‌ను మరోసారి సీసీఎల్ఏకు పంపించారు. మూడోసారి ప్రస్తుత కలెక్టర్ కుమార్ దీపక్ 27–6,2024న సర్వే నంబర్ 42లోని 102.10 ఎకరాలపై సర్వే చేయాలంటూ కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంచిర్యాల డివిజన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫర్ సర్వే జీ.గంగాధర్ సమక్షంలో ఐదురుగరు తహసీల్దార్లు, నస్పూర్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారితో సర్వే చేయించారు. ఈ రిపోర్టు కూడా కలెక్టర్‌కు చేరింది.

సర్వే నంబర్42కు సంబంధించిన సమస్త సమాచారంతో ఈ సర్వే రిపోర్టు కలెక్టర్‌కు చేరింది. ఇన్నిసార్లు రిపోర్టులుకలెక్టర్లకు.. అక్కడి నుంచి సీసీఎల్ఏకు సర్వే నంబర్ 42,టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ భూములపై నివేదిక వెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా రిటైర్డ్ టీఎన్జీవోలు కొందరు ప్లాట్ల కేటాయింపుల్లో తమకు నష్టం చేశారంటూ సీసీఎల్ఏకు ఫిర్యాదు చేయడంతో మారోసారి కలెక్టర్‌ను విచారణకు ఆదేశించింది. ఆబాధ్యతను కలెక్టర్ డీసీవోకు అప్పగించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది.సర్వే నంబర్ 42, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీపై ఇప్పటికే ఎన్నోసార్లు సర్వేలు చేశారు. సీసీఎల్ఏ, కలెక్టర్లకు ఆ రిపోర్టులు అందజేశారు. అయినా మళ్లోసారి విచారణ అంటూ కాలయాపన చేస్తున్నారు. అంటే గతంలో సర్వే చేసి, అందజేసిన రిపోర్టులకు విలువ లేదా.. లేకపోతే గత అధికారులు సరిగా సర్వే చేయలేదా. ఇప్పుడు డీసీవో ఆధ్వర్యంలో చేస్తున్న విచారణలోనైనా నిజానిజాలన్నీ బయటపెట్టాలి.

# కల్వకుర్తి అభివృద్ధే నా అభిమతం : కసిరెడ్డి



ఆమనగల్లు : ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానే తప్ప తనకు ఎవరిపై ద్వేషం లేదని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన అభిమతమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో, కడ్తాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జైపాల్ యాదవ్ తనపై మాట్లాడిన భాష పదజాలం ఉచ్చరించరాని విధంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాసగౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా, కౌన్సిలర్ లక్ష్మణ్, మండల, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు జగన్, బీచ్యనాయక్,మానయ్య, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి,నాయకులు పాల్గొన్నారు.మాడ్గుల మండలం నల్లవారిపల్లికి వీలైనంత త్వరగా బీటీ రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అవురుపల్లి నుంచి నల్లవారి పల్లికి ఇప్పటికే మంజూరైన రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయించాలని, నల్లవారి పల్లి నుంచి చంద్రాయన్‌పల్లికి, మాడ్గులరోడ్డు నుంచి మంజూరైన రూ.కోటి నిధులకు తోడు అవసరమైతేమరో కోటి రూపాయాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే హాజరై తహసీల్దార్లు లలిత, ముంతాజ్‌లతో కలిసి 85 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఆయా చోట్ల నిర్వహించిన సమావేశాల్లో కసిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తన గూర్చి వ్యక్తిగతంగా చేసిన విమర్శలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, అభివృద్ధే తన అభిమతమని, తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానన్నారు. జైపాల్‌యాదవ్ గూర్చి తాను ఎప్పుడూ వ్యక్తిగతంగా మాట్లాడలేదని, ఇకపై ఒక్కమాట మాట్లాడబోనని, ఏదైనా సందర్భంవస్తే గారు అని సంభోదిస్తానని, తాను సంస్కారం తెలిసినవాడిని కాబట్టే జైపాల్ యాదవ్‌ను వ్యక్తిగతంగా దూషించకుండా పాలసీలపై మాత్రమే ప్రస్తావించానని, కేసీఆర్, కేటీఆర్ ఇచ్చిన హామీల అమలుకు కృషిచేయలేదని మాట్లాడానని స్పష్టంచేశారు. జైపాల్ యాదవ్ తనపై మాట్లాడిన భాష పదజాలం ఉచ్చరించరాని విధంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాసగౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా, కౌన్సిలర్ లక్ష్మణ్, మండల, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు జగన్, బీచ్యనాయక్, మానయ్య, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మాడ్గులమండలం నల్లవారిపల్లికి వీలైనంత త్వరగా బీటీ రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంజూరైన రూ. కోటి నిధులకు తోడుఅవసరమైతే మరో కోటి రూపాయాలు అందిస్తామన్నారు.

## పాల్వంచ లో ఆదివారం జరిగిన పలు శు భకార్యాల్లో పాల్గొన్న.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచ జ్యోతి నగర్ లో చావ సత్యనారాయణ, నూతనంగా నిర్మించిన గృహానికి ప్రవేశ మహోత్సవంలో,కొత్వాల, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచ నివాసి ఎన్ఎండిసి. ఉద్యోగి,ఆకుల అప్పారావు, కుమార్తె వివాహం సందర్భంగా ,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి ఉపాధ్యాయుడు,రమణ, కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో,కొత్వాల,పాల్గొని ఆశీర్వదించారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం నివాసి,నిమ్మల నగేష్, కుమార్తె వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీనివాసరావు,కుమ్మరికుంట్ల నాగా, చావా సురేష్, లోగాని రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకలు సీయోను ప్రార్ధన మందిరం పోలంపల్లిలో





మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 20( తెలంగాణ పత్రిక )చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఆదివారం నాడు పోలంపల్లి సీయోను ప్రార్థన మందిరంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి దైవజనులు పాస్టర్ రాజశేఖర్, మాట్లాడుతూ ఈస్టర్ పండుగ యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు లోతుగా వివరించడం జరిగింది ఈస్టర్ అనగా యేసు క్రీస్తు ప్రభువు 2000 సంవత్సరాలకు పూర్వం ఆయన ఈ లోకంలో పరిశుద్ధుడిగా జన్మించి పరిశుద్ధుడిగా జీవించి,లోక మానవులందరి కొరకు,శుక్రవారం సిలువ వేయబడి,తిరిగి ఆదివారం రోజున పునరుత్థానుడై మరణమును జయించి తిరిగి లేచడు. ఆయన యందు విశ్వాసముంచు ప్రతి వారు ఆయన ఎలాగునైతే మరణాన్ని జయించి తిరిగి లేచాడో ఆయనను నమ్మిన వారందరూ కూడా ఆయన రాకడలో అలాగుననే సజీవులుగా లేపబడతారని, అందులో ఉన్న ఆత్మీయ సత్యాన్ని దైవజనులు బోధించారు. ఈ కార్యక్రమంలో, సంఘ సేవకురాలు, బ్లెస్సి సీయోను ప్రార్థన మందిరం, సంఘ పెద్ద, బోయాజ్, పీటర్, లాజర్, ఇస్సాకు, జోసెఫ్, యాకోబు, ఆకుల, నరేష్, పౌలు, నెహెమ్యా, బన్నీ, విష్ణు, తేజ, విన్ను, అభి, జాయ్, నిస్సి, రుధిర్, యూదా, సంఘ సభ్యులు, స్త్రీలు, పాల్గొన్నారు,

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టి ఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 20( తెలంగాణ పత్రిక)కోహిర్ మండలం గొటిగార్ పల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన శికారి శ్రీనివాస్ కుమార్తె వివాహా వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి బాల్ రాజ్ ఇమ్రాన్ బి సంగన్న శంకర్ యస్.గోపాల్ మాణయ్య,చెంగల్ జైపాల్ యస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి భవాని మందిరంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు

సంగారెడ్డి ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి పట్టణం పాత బస్టాండ్ సమీపంలోని భవాని భవానీశ్వరి దేవాలయంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు మహిళలందరూ కలిసి పూలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించి లలితా సహస్ర పారాయణం చదివారు. అమ్మవారిని పూలతో సాంఘికంగా నక్షత్ర వేడుకలకు అనుగుణంగా తయారుచేసి అనంతరం అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని జరిపించారు. భవాని మందిరంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించిన తర్వాత పట్టణ పురవీధుల మీదుగా అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని జరిపించడం జరిగినది.



# ఎం ఎస్ హై స్కూల్ వార్షికోత్సవం





సదాశివపేట, ఏప్రిల్ 20, (తెలంగాణ పత్రిక ) శనివారం రాత్రి సదాశివపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎంఎస్ హై స్కూల్ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొహమ్మద్ అన్వార్ అహ్మద్,ఎంఎస్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్. అబ్దుల్ వాసే, అసోసియేట్ డైరెక్టర్, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ, మొహమ్మద్ సోహైల్, అసోసియేట్ డైరెక్టర్, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎంఎస్ హై స్కూల్ వార్షికోత్సవం “అఖ్లాఖ్ షో టోవర్డ్స్ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ” )పేరుతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి నైతిక విలువలు, ప్రవక్త స.అ.వ్ జీవితం మరియు సందేశం పట్ల అవగాహన పెంపొందించడానికి కీలకంగా నిలిచింది. విద్యార్థులు అన్ని తరగతుల నుండి పాల్గొని ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ్) జీవిత చరిత్రపై ప్రసంగాలు, ప్రదర్శనలు మరియు కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి లిమొహమ్మద్ అన్వార్ అహ్మద్లి గారి స్పెషల్ స్పీచ్ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమం ముగింపులో విద్యార్థుల లివిద్యా ప్రావీణ్యంలి మరియు లిప్రతిరోజూ అయిదు సార్లు నమాజ్ ప్రార్థన చేయడంపై ఉన్న నిబద్ధతలికు ప్రత్యేక అవార్డులు అందజేయడం జరిగింది. పలువురు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, ఈ వేడుకను మరింత అద్భుతంగా మార్చారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి..

**- మతచందాసవాదులను వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి-మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి..**





మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా కొల్చారం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రహదారి నుంచి గ్రామానికి వెళ్లే దారిలో ఆవిష్కరించడం జరిగింది దీనితో గ్రామంలో ఉన్న మత చందాసవాదులు జీర్ణించుకోలేక అంబేద్కర్ విగ్రహం ముందు మూడు అడుగుల ముందు అంబేద్కర్ కనిపించకుండా అక్కడ చత్రపతి శివాజీ విగ్రహం పెడతామని జండా పాతడం జరిగింది అంటే దీనికి అర్థం అంబేద్కర్ కనిపించకుండా చేయాలి అని కుట్ర చేయడం జరిగింది, అంబేద్కర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉంటే వాళ్లు జీర్ణించుకోలేకపోయారు, దీన్ని తీవ్రంగా ఖండిస్తూ దానిలో భాగంగా నిన్న మండల కేంద్రమైన కొల్చారం గ్రామం ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థలంలోకి వెళ్లి పరిశీలించి చూడడం జరిగింది అక్కడ వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడం జరిగింది, గ్రామంలో కొంతమంది మత చెందాసావాదులు అంబేద్కర్ వ్యతిరేకవాదులు అంబేద్కర్ను అవమానపరచడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం ముందు జెండా పాతడం అవమానపరచడమే స్థానికంగా ఉన్న అంబేద్కర్ సంఘం గ్రామంలో ఉన్న అంబేద్కర్ వాదులందరితో మాట్లాడడం జరిగింది చెట్లపల్లి యాదగిరి మాదిగ మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానపరిచిన ఆ జెండా పాతిన మత చెందాసవాదులను వెంటనే అరెస్టు చేసి, 24 గంటల్లో వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, డిమాండ్ చేస్తున్నాం ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది డి.ఎస్.పి కి అంబేద్కర్ అవమానపరిచిన వారందరిపై ఫిర్యాదు చేయడం జరిగింది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో– ముప్పారం ప్రకాశం, సాహసం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, మాలల హక్కులరాష్ట్ర కోఆర్డినేటర్ మైసయ్య, ఎమ్మెస్ పి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ మాదిగ, మెదక్ నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు బాల్రజ్ మాదిగ, బీఎస్పీ జిల్లా నాయకులు శాంత కుమార్, పవన్ కుమార్ దుర్గా దాస్ మాదిగ నల్లోల్ల మొగులయ్య మాదిగ మాల మహానాడు నాయకులు పెంటయ్య, ప్రభాకర్, కిరణ్, వంశీ అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, కొన్యాల, రెడ్డి ఖానాపూర్, రెడ్డిపాలెం,హత్నూర, దౌల్తాబాద్, తదితర గ్రామాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాసాల గురువులు రెవరెండ్ కాంతారావు, కొన్యాల గురువులు రెవరెండ్ అమృతయ్య, లు వాక్యోపదేశం చేశారు. ఉదయాన్నే స్త్రీలందరూ తెల్లటి నూతన వస్త్రములు ధరించి కాగడాలు చేత పట్టుకొని ఏసుక్రీస్తుకు జయం కలుగును గాక జయం జయం హల్లెలూయ అంటూ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయాల ముంగట ఏర్పాటు చేసిన సిలువ వెలుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తు 33½ సంవత్సరాలు ఈ లోకంలో అనేక బోధనలు చేసి నీ నా పాపముల నిమిత్తం సిలువ వేయబడి చనిపోయి పాతిపెట్టబడి మూడవ దినమున పునరుత్థానుడై లేచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టోరేట్ కమిటీ మెంబర్స్ నాయికోటి ప్రభాకర్,పాముల భాస్కర్,పాముల సాగర్,మదువ సామెల్,నీరుడి రమేష్,సంఘ పెద్దలు: గుడెపు భాస్కర్, శంకరయ్య,లక్ష్మయ్య యాదగిరి, నాయికోటి సుధాకర్,సాకలి ప్రభాకర్ గంగయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.





## పాలకుర్తి గులాబీ సైనికులు చీమల దండులా కదలాలి..!

**-ఈ నెల 27 న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి -గులాబీ సైన్యాన్ని చూసి ఎమ్మెల్యేకు వణుకు పుట్టాలే -అత్త కోడళ్ళ అంతర్గత పోరుతో అభివృద్ధి శూన్యం -అనుభవం లేని ఎమ్మెల్యేతో పాలకుర్తి ఎడారి**

పాలకుర్తి,ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు చీమల దండై కదలి రావాలని పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని విస్నూరు, చెన్నూరు, మంచుప్పుల గ్రామాలలో పార్టీ నాయకులతో రజతోత్సవం, జాబ్ మేళా సన్నాక సమావేశం నిర్వహించారు. బహిరంగ సభ, జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పాలకుర్తిని అభివృద్ధికి నోచుకోని పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచానికి చాటి చెప్పిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి దయాకర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త కోడళ్ళ మధ్య ఆధిపత్యం కోసం జరుగుతున్న అంతర్గత పోరుతో పాలకుర్తి అభివృద్ధి నల్లేరు మీద నడకల శూన్యంగా మారిందని ఆరోపించారు. రాజకీయాలపై ఎలాంటి అవగాహన అనుభవం లేని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రజలు నమ్మి గెలిపిస్తే పాలకుర్తిని మళ్లీ ఎడారిగా మార్చిందని దుయ్య బట్టారు. ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చే పాలకుర్తి గులాబీ సైన్యాన్ని చూసి ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో గొడవలు పక్కనపెట్టి సమిష్టిగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. ఇంచార్జీ ఝాన్సీరెడ్డి డబ్బుతో కమర్షియల్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే



తమ సత్తా ఏంటో నిరూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లో ఎప్పటికప్పుడు చర్చలు పెడుతూ ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓడిపోతానని తనకు ముందే తెలిసిన నమ్ముకున్న కార్యకర్తల కోసమే ఎర్రబెల్లి పోటీ చేశాడని తెలిపారు. ప్రజల మనిషిని ఓడించి ఇబ్బందులు పడుతున్నామని మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా దయాకర్ రావు నే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని పాలకుర్తి ప్రజలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. యువత ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ నాయకుడు పుస్కూరి శ్రీనివాస రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, వేణు, కళింగరావు, మాటూరి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోని అమలు చేయాలి

**సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు పాండు నాయక్**



మఠంపల్లి, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సి పి ఎం పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అదేవిధంగా 2 లక్షలరుణమాఫీ ఇంకా కొంతమంది రైతులకు అమలు కాలేదనిఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామానికి గ్రామానికి చెందిన గ్రామ యువ నాయకుడు అశోక్ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవేళ్ల విఠల్,వరం కమిటీ చైర్మెన్ వీరారెడ్డి,వైస్ చైర్మెన్ తుకారం,మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశ్ కరుమ, కార్యదర్శి కార్యదర్శి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ మహబూబ్ పటేల్ , మాజీ యంపిటిసీ లు,విష్ణు వర్దన్ రెడ్డి,నిరంజన్,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు, చంద్రశేఖర్,హన్మంతు, కూడా నాయకులు మల్లు పటేల్, విష్వనాథం, జైపాల్ రెడ్డి,అడివయ్య అశోక్ రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో బోర్ ఏర్పాటు చేసినసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 20( తెలంగాణ పత్రిక )జహీరాబాద్ టౌన్ బాగారెడ్డి పల్లీ లో నీటి సమస్యను స్థానిక ప్రజలు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి బోర్ వేయిస్తామని హామీ ఇచ్చారు దీంతో ఆదివారం రోజున బోర్ డ్రిల్ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు ప్రజలు కష్టాలు పడకుండా ఉండేందుకు బోర్ డ్రిల్ చేయిండం పట్ల స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి కి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి యూత్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర్ రెడ్డి జగదీష్ గుప్త బి మల్లికార్జున్ నాగేష్ గోపమ్మ వెంకయ్య మరియు బాగారెడ్డి పల్లీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 20 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం మరియు అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం 21-04-2025 ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## చింతలపాడు గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ రాజ్ కుమార్

పినపాక,, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక)పినపాక: మండలంలోని చింతలపాడు ఆదివాసి గ్రామాన్ని ఏడుల్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ శనివారం సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సన్మార్గంలో ప్రయాణించి మంచి పేరు తెచ్చుకోనీ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా మమ్మల్ని సంప్రదించాలని అన్నారు అసాంఘిక శక్తులకు సహకరించకూడదని గ్రామాలకు కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. చిన్నారులకు స్వీట్స్, బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయండి..!

### - వెనుకబడిన ప్రాంతం హుస్నాబాద్ కు సైనిక్ స్కూల్ కేటాయించండి.!!

### - కేంద్రమంత్రి బండి సంజయ్ ని కోరిన హుస్నాబాద్ బిజెపి నాయకులు



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక) కేంద్రహోంశాఖ సహాయమంత్రి, స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని ఆదివారం కరీంనగర్ లోని మంత్రి స్వగృహంలో కలిసి హుస్నాబాద్ వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ని కలిసి కరీంనగర్ పార్లమెంట్ పరిదిలోని హుస్నాబాద్ టౌన్ లేదా సిరిసిల్ల లో రక్షణశాఖ పక్షాన సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలనీ కోరిన సందర్బంగా స్కూల్ ను వెనుకబడిన ప్రాంతమైన హుస్నాబాద్ లో ఏర్పాటు చేయాలనీ మరియు ఎల్కతుర్తి నుండి హుస్నాబాద్ మీదుగా రామాయంపేట వరకు జాతీయ రహదారి గుండా ప్రయాణికులకు ప్రమాదం జరిగితే తక్షణమే వైద్యసహాయం అందించేందుకు గాను కేంద్రప్రభుత్వం ద్వారా ట్రామా కేర్ సెంటర్ ను హుస్నాబాద్ హాస్పిటల్ లో ఏర్పాటుకు కృషిచేయాలనీ హుస్నాబాద్ పట్టణ బిజెపి పక్షాన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, వడ్లకొండ రవికుమార్ రెడ్డి, చెరకు సంపత్, తిరుపతి నాయక్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శక్తి, ముక్తి మానవ జీవితానికి పరమపద సోపానాలు

### -నవాబుపేటలో వెల్లి విరుస్తున్న ఆధ్యాత్మిక భావన -శివాలయ పునర్నిర్మాణానికి కంకణ బద్ధుడైన కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి-శివాలయ పునర్నిర్మాణానికి కాల్వ రాజారెడ్డి రూ: 1,11,116 రూపాయల విరాళం అందజేత



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,20 (తెలంగాణ పత్రిక): భక్తి, శక్తి, ముక్తి మానవ జీవితంలో పరమపద సోపానాల్లాంటివని శివాలయ కమిటీ అధ్యక్షుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో..ఆ శివాలయాన్ని కూల్చివేసి..నూతన శివాలయ పునర్నిర్మాణానికి కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి కంకణ బద్దుడయ్యాడు. గ్రామస్తులనంతా ఏకం చేసి..విరాళాలు సేకరిస్తూ..శివాలయం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో నవాబుపేట గ్రామానికి చెందిన కాల్వ రాజారెడ్డి రూ: 1,11,116 లక్షల రూపాయల విరాళం అందించి భక్తి భావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. భక్తి భావం వలన ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, ఈర్ష్య, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు మోత్కూరి నరేష్, బిళ్ళ సత్యనారాయణరెడ్డి, కాల్వ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్ గౌడ్, కొక్కుల సారంగం, మోత్కూరి రాజు, తీగల నాగరాజు, సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మందల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, తిప్పణవేణి రవి, చింతనిప్పుల మధు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా

### - పీపీగా అవకాశం ఇచ్చినందుకు సీఎం కు, మంత్రులకు కృతజ్ఞతలు- పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక): బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడడంతోపాటు నిందితులకు శిక్ష పడేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని (పీపీ) అడ్వకేట్ జీవన్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సిద్దిపేట జిల్లా ప్రధాన కోర్టుకు మొట్టమొదటి రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాష్ట్ర ప్రభుత్వం తనకు అవకాశం కల్పించిందని అడ్వకేట్ జీవన్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారుడు వేము నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, పిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా తన వంతుగా బాధ్యతగా ప్రభుత్వానికి సహకారం అందిస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న వాటిని తీరుస్తానన్నారు. సిద్దిపేట జిల్లా కోర్టులో ఇప్పటివరకు చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటిపై దృష్టి సారించి కేసులు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా కోర్టు నిర్వహించే ప్రతి సమీక్షలో పాల్గొని కేసులు పరిష్కరిస్తామన్నారు. క్షణికావేశంతో చేసిన నేరాల వల్ల ఎంతోమంది కుటుంబాలకు దూరమవుతున్నారన్నారు. నేరాలకు పాల్పడిన వారందరికీ శిక్షలు పడేలా చేసి ఇలాంటి నేరాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో అడ్వకేట్ పత్రి ప్రకాష్, ఖలిముద్దీన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి ఎమ్మెల్యే జీఎస్సార్...




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 20 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ కార్యక్రమానికి మద్దతుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు.ఎమ్మెల్యే పట్టణంలోని జామా మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిమ్ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముస్లిమ్ ల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శించారు.కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మగ్దూంపూర్ విద్యార్థికి జేఈఈ మెయిన్స్ లో 299 ర్యాంకు...

### వైకల్యాన్ని అధిగమించి ర్యాంకును సాధించిన రాకేశ్



నంగునూరు, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక): "ఏదీ తనంత తానై నీ దరికి రాదు శోధించి సాధించాలి... అదియే ధీర గుణం" -శ్రీ శ్రీ. మహా కవి శ్రీ శ్రీ పేర్కొన్నట్లు పట్టుదలకు కృషి తోడైతే విజయం దగ్గరవుతుంది. వైకల్యం శరీరానికే కానీ మేధస్సుకు ఉండదు. శారీరక వైకల్యాన్ని తలుచుకుంటే ఆత్మన్యూనతకు గురవుతారు. వైకల్యాన్ని అధిగమించి ఆత్మ విశ్వాసంతో అడుగేస్తే అద్భుతాలు సృష్టిస్తారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్ గ్రామానికి చెందిన అచ్చిన రాకేశ్ మాట్లాడటంలో ఉన్న ఇబ్బందిని తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల ప్రోత్సాహంతో అధిగమించాడు. జేఈఈ మెయిన్స్ ఫలితాలు అఖిల భారత స్థాయిలో పీడబ్ల్యూబీడీ (పర్సన్ విత్ బెంచ్ మార్క్ డిసబిలిటీ) కోటలో 299 ర్యాంక్ సాధించి ప్రతిభను చాటాడు. శారీరకంగా మాట్లాడడంలో ఉన్న వైకల్యం మేధస్సుకు లేదని నిరూపించాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్ లో రైతు కుటుంబానికి చెందిన అచ్చిన పర్శయ్య, పద్మ దంపతుల ముగ్గురు సంతానం. వ్యవసాయం చేస్తూ, గొర్రెల పెంపకంతో కుటుంబాన్ని పోషిస్తూ పిల్లలను చదివించారు. పెద్ద కూతురు సౌమ్య బీ టెక్ చివరి సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమార్తె సింధు పాలిటెక్నిక్ డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతోంది. మధ్య సంతానమైన అచ్చిన రాకేశ్ కు చిన్నప్పటి నుండి మాట్లాడడంలో ఇబ్బంది ఉంది. నత్తి ఉండడంతో చదువులో ఇబ్బంది పడేవాడు. దీనిని గుర్తించిన అతని తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ప్రోత్సహించేవారు. వీరందరూ అందించిన ప్రోత్సాహంతో తను చదువు కొనసాగించారు. ప్రాథమిక విద్యను నంగునూరులోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చదివాడు. పదో తరగతిలో 9.5 జీపీఏ సాధించడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా కార్పొరేట్ కాలేజీలో ఉచిత సీటు లభించింది. దీంతో బోడుప్పల్ లోని ఎస్ఆర్ కాలేజీలో ఇంటర్లో చేరి చదివాడు. అక్కడ లెక్చరర్లు, స్నేహితుల సహాయంతో తనకున్న వైకల్యాన్ని అధికమించి చదివాడు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 390 మార్కులు సాధించాడు. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతూనే జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాశాడు. మెయిన్స్ లో గణితంలో 83.1478781, భౌతిక శాస్త్రంలో 63.5859486, రసాయన శాస్త్రంలో 68.8543186 ఎన్టీఏ స్కోర్ ను మొత్తం మీద 73.6770558 స్కోర్ సాధించి అఖిల భారత స్థాయిలో పీడబ్ల్యూబీడీ కేటగిరిలో 299 ర్యాంకు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. జేఈఈ మెయిన్స్ లో 299 ర్యాంకు సాధించిన రాకేశ్ ను గ్రామస్తులు అభినందించారు.

## మొ ట్లపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,20(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఆట, పాటలు, జానపద నృత్యాలు, దేశభక్తి నాటికలు, విద్యా విషయక నాటికలు, ఏకపాత్రాభినయాలు, వెస్ట్రన్ డ్యాన్సులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన ఆంగ్ల ప్రసంగాలు, ఆధునిక విద్యా విధానం పైన ప్రసంగాలు ఇలా అనేక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా ఉర్రూతలూగింది. విద్యార్థుల ఆట, పాటలతో పాఠశాల ప్రాంగణమంతా మారుమోగింది. అనంతరం జరిగిన సమావేశంలో డ్యాగ రమేష్ యాదవ్ మాట్లాడారు. ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిదని, మన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం చాలా కష్టపడి పని చేస్తున్నారని, మన పిల్లలను మన బడిలో చేర్పించి..నేటి భావి భారత భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. దాంతోపాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా వారి సమయాన్ని కేటాయించి విద్యార్థుల నడవడికను గమనించాలన్నారు. పాఠశాల ప్రగతి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అదేవిధంగా 2004-2005 గురుకుల ప్రవేశ పోటీ పరీక్షల్లో పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరై..10 మంది విద్యార్థులు సీట్లు సాధించుకున్నారంటే..ఉపాధ్యాయుల పాత్ర ఏనలేనిదని కొనియాడారు. కాగా పదిమంది గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి టెంపుల్ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి రూ. 1,116 రూపాయలను బహుమతిగా సభాముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల హెడ్మాస్టర్ తోటపల్లి మహేష్, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ ఆళ్ల వనమాల, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కలాస, ప్రతాప్. ఎంపీపీఎస్ తాడిచెర్ల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ బత్తుల సదానందం, ఎంపీఆర్ఎస్ రామారావు పల్లి ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ బండారి పద్మ, ఎంపీపీఎస్ మెట్టుపల్లి హెడ్మాస్టర్ కొత్తూరి అంకూస్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు డి నాగేందర్, ఉయ్యాల సురేందర్, పి శ్రీధర్, లత, సునీత, రమేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు, విద్యాభిమానులు, పాఠశాల బాగును కోరే దాతలు, యువకులు, వృద్ధులు అనేకమంది ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చారు. కాగా పాఠశాల హెడ్మాస్టర్ తోటపల్లి మహేష్ పాఠశాల వార్షిక నివేదిక చదివి వినిపిస్తున్నంత సేపు పిల్లలు వారి తల్లిదండ్రుల కరతాళ ధ్వనులతో అభినందించారు.

## చలివేంద్రము ప్రారంభం, ఇండోర్ స్టేడియం పనుల పరిశీలన, గోవిందాంబ స్వామీ వీరబ్రహ్మేంద్ర స్వామీ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,20(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి పట్టణం కేంద్రంలో బస్టాండ్ దగ్గర శ్రీ అక్షర చారిటీస్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుతోట కార్తీక్ ఏర్పాటు చేసిన చలివేంద్రమును భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని నిర్వాహకులను అభినందించారు.అనంతరం రెడ్డి కాలనీలో గల సీసీ రోడ్ ప్రారంభ కార్యక్రమానికి హాజరై టెంకాయ కొట్టారు.తదనంతరం సుభాష్ కాలనీలో గల ఇండోర్ స్టేడియం మరియు ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేడియం, ఆడిటోరియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు.అనంతరం కార్ల్ మార్క్స్ కాలనీలో గల శ్రీ మద్విరాట పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ విగ్రహ ప్రతిష్ఠాపనపాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, భక్తులు ఎమ్మెల్యే కి తిలకము పెట్టి శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



పినపాక, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక)ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా జరిగాయి. పినపాక మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి , స్వీట్లు పంచారు. అనంతరం ఆయన పరిపాలనా విధానాన్ని, అమలు పరచిన పథకాల గురించి కొనియాడారు. విజనరీ పాలనదక్షత కలిగిన నాయకుడిగా ఆయన ఇరు రాష్ట్రాల అభివృద్ధి కోసం చేసిన సేవలు , హైదరాబాద్ అభివృద్ధి ఆయన కృషే అన్నారు. అనంతరం ఆయన ఆరోగ్యంగా ఉండాలని, తెలంగాణలోనూ సీఎం చంద్రబాబు నాయుడు సేవలు కావాలని కోరుతూ పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు, కోడిరెక్కల సత్యం, కొడిరెక్కల సమ్మయ్య, రెబ్బల వీరమోహన్ రావు, షేక్ నభి సాహెబ్, షేక్ పెంటు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులుగా

# చిన్నం వెంకటరమణ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )ఏప్రిల్ 20 :రాజపేట గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా చిన్న వెంకటరమణ గెలుపొందారు.ఆదివారం ఎన్నికల పోలింగ్ నిర్వహించగా భారీ మెజారిటీతో చిన్నం వెంకటరమణ ఎన్నిక నల్లేరుపై నడకలా సాగింది. ముగ్గురు అభ్యర్థులు చిన్నం వెంకటరమణ,బిర్రు లవన్, పెంట సత్యనారాయణ లు అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ దాఖలు చేయగా రెండు రోజుల ప్రచారం అనంతరం ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికల అధికారి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేంద్రరెడ్డి ఎన్నికలు నిర్వహించారు. భోజన విరామానంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది.చిన్నం వెంకటరమణ కు 102 ఓట్లు రాగా సమీప అభ్యర్థి బిర్రు లవన్ కు 53 ఓట్లు వచ్చాయి. మూడవ అభ్యర్థి పెంట సత్యనారాయణకు 10 ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్నం వెంకటరమణ 49 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఎన్నికల అధికారి బూరుగు మహేంద్రరెడ్డి ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గెలుపొందిన వెంకట్ రమణ మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని,రాజపేట పట్టణంలోని పద్మశాలి కులస్తుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూ అండగా ఉంటానని,అర్హులైన పద్మశాలి కులస్తులకు అందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ మంజూరి అయ్యేలా పాటుపడతానని హామీ ఇస్తూ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.అంతకుముందు జరిగిన ఎంపికలో డైరెక్టర్ లుగా ఆడెపు రాజు, చుంచు నారాయణ, పొట్టభత్తిని వెంకటేశం,స్వర్గం బాలకిషన్,బిర్రు బాలకిషన్,గొట్టిపాముల సాయి,పెంట రమేష్,బల్ల కృష్ణమూర్తి గర్దాసు శ్రీశైలం లు ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికలను తలపించేలా రాజపేట పద్మశాలి పట్టణ సంఘం ఎన్నికలు తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. రాజపేట పట్టణంలో 750 మంది ఓటర్లు ఉండగా 250 మంది పట్టణ అధ్యక్షుని ఎన్నికకు ఓటర్లు ఉండగా 165 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.రాజపేటలో 200 నివాస గృహాలు ఉండగా అన్ని కులాల కంటే పద్మశాలి కులస్తుల నివాస గృహాలు ఓట్లు ఎక్కువగా ఉంటాయి.గతంలో పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు ఓటమి గెలుపులను నిర్ణయించారు.అంతేకాకుండా పలువురు పద్మశాలి కులస్తుల తరపున ప్రజాప్రతినిధులుగా కుల బలంతో గెలిచిన వారు కూడా ఉన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఐక్యంగా ఉండి ఎన్నికలు నిర్వహించుకుందామని కన్న పద్మశాలీ కళలు ఆదివారం రోజు నెరవేరాయి.అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నం వెంకటరమణ ను రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలు పార్టీల వారు కుల సంఘాల వారు ప్రత్యేకంగా అభినందించారు.చిన్నం వెంకట రమణ అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో పద్మశాలి కులస్తులు స్వీట్ల పంపిణీ చేసారు.

## వివిధ కార్యక్రమంలో పాల్గొ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 మండల్ పరిధిలోని ఇందూరు గ్రామ పార్టీ అధ్యక్షులు మాణిక్యం మనమరాలి తోటల , ఇంధుర్ సొసైటీ చైర్మెన్ హన్మంతు మనమరాలి తోటల ఆందోల్ మాజీ శాసన సభ్యుడు చంటి క్రాంతి కిరణ్ ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేల్పుల విఠల్,వరం కమిటీ చైర్మెన్ వీరారెడ్డి,వైస్ చైర్మెన్ ఈశ్వరం,మండల బి ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ , మాజీ యంపిటీసీ లు,విష్ణు వర్దన్ రెడ్డి,నిరంజన్,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్, మండల నాయకులు మాజీ సర్పంచ్, చంద్రశేఖర్,హన్మంతు, నాయకులు మల్లు పటేల్, విష్ణునాథం, జైపాల్ రెడ్డి,ఆదివయ్య, అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్ మేళాలి



సంగారెడ్డి ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఐటిఐ సర్టిఫికెట్లతో మేలకు హాజరుకావాలని పేర్కొన్నారు. 20 ప్రముఖ కంపెనీలు ఈ మేళలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చదువుకొని ఐటిఐ చేసి పూర్తిగా తిరిగేవాళ్ళు ఈ యొక్క అవకాశాలు ఏ కంపెనీ వరిస్తుందో చూసుకొని వెళ్లాలని ఆయన తెలిపారు. 20 కంపెనీలు ప్రముఖ కంపెనీలతో మేళా జరుగుతుందని ఇలాంటి కంపెనీలు అతి తక్కువగా వస్తాయని ఇలాంటి సదా అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## ఉదయశ్రీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. 2009-2010 బ్యాచ్




నర్సంపేట ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లో ఆదివారం రోజున ఉదయశ్రీ పాఠశాల 2009–2010 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 15 సం,, రాలు పూర్తయిన శుభ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న రోజుల్లో తమ స్కూల్ లో చదువుకున్న ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని స్నేహితులు అందరూ ఆనందం గా గడుపడం జరిగింది. ఆ రోజుల్లో విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులను వారు నేర్పిన, గద్దించిన మాటలను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం అధ్యాపకు లను శాలువాలతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థుల డాన్సులు సినీ జానపద గీతాలతో పాటలు పాడారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నిమ్మాని అనిత జగదీశ్వరరావు అధ్యాపకులు రమేష్, మసూద్, కృపాకర్ రెడ్డి సతీష్ సాంబరెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మునుగోడు:మండలంలోని కొంపల్లి గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మక్కెన అప్పారావు కోరారు.ఆ గ్రామంలోని శివాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,డిసిసిబి చైర్మన్ కుంభంశ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి స్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ సోమనబోయిన లక్ష్మణ్ , బోర్డు మెంబర్స్ బేకు మెట్ల శ్రీరాములు ,వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,డిసిసిబి చైర్మన్ కుంభంశ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ మంలో గ్రామ కార్యదర్శి స్వామి రైతులు దాము యాదయ్య ఎడ్ల రామలింగయ్య, జీడిమెట్ల రామలింగయ్య, నెల్లికంటి శంకరయ్య , మోగుదాల శివయ్య , రావుల రమేష్, నూర్ మొహమ్మద్ ఉన్నారు.

# . షాద్‌నగర్ 9వ వార్డులో పార్కులో సిమెంట్ బెంచ్‌ల ఏర్పాటు

## వయోవృద్ధులను సత్కరించిన ఎమ్మెల్యే శంకర్

### కాలనీవాసులతో ముఖాముఖి: సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

షాద్‌నగర్, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక)షాద్‌నగర్ పట్టణ 9వ వార్డులోని మల్లికార్జున కాలనీలో పార్కులో సీనియర్ సిటిజన్స్ కోసం సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ గోదా మాధవులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్కు కూర్చోవడానికి వసతి కల్పించాలన్న వారి కోరిక మేరకు ఈ ఏర్పాటు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,ప్రజల అవసరాల కోసం మాధవులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం. కాలనీవాసులతో ముఖాముఖి చర్చ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నాం. వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తాను," అని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాలనీలోని వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. సిమెంట్ బెంచ్‌లను ఉచితంగా అందించిన మాధవులు యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. “మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజలు కూడా మాధవులకు పూర్తి సహకారం అందించాలి," అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, దంగు శీను, కేకే కృష్ణ, కుప్పునూరు ప్రవీణ్, మాణిక్యం, ఆకుల వీరేశం, గంగమని సత్తయ్య, వెంకటేశ్ యాదవ్, శ్రీధర్ గౌడ్, సందీప్



గౌడ్, రంజిత్, అక్షయ్, మాజీ ఎంపిటీసీ రజిత, జయ, శ్రీకాంత్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, విజేందర్ రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్, పురుషోత్తం, విట్యాల జగన్, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫోటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్, టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. 9వ వార్డులోని మల్లికార్జున కాలనీతో పాటు ఇతర కాలనీలనుంచి కూడా ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పిడుగుపాటు.. చెట్టు కింద ఉన్న ఆవు మృతి

## రూ.80వేలతో కొనుగోలు చేసిన ఆవు మృత్యువాత

కేశంపేట, ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక) కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఓ పాడిరైతు జీవనాధారాన్ని బలితీసుకుంది. గ్రామానికి చెందిన బడక సత్యనారాయణ అనే రైతు పెంచుతున్న పాడి ఆవు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో భారీ వర్షం మొదలైంది. ఆ సమయంలో బడక సత్యనారాయణ తాను సాగుచేసే వ్యవసాయ పొలంలో చెట్టు కింద తన ఆవును కట్టిపెట్టినట్టు తెలిపారు. అయితే ఉరుములు, మెరుపులు అధికంగా ఉండటంతో ఒక్కసారిగా పిడుగు ఆచెట్టు మీదకు పడింది. దాంతో చెట్టు కింద ఉన్న ఆవు తీవ్రమైన విద్యుత్ ఛార్జ్‌కు గురై ఘటనాస్థలంలోనే ప్రాణాలు విడిచింది. మృతిచెందిన ఆవును ఇటీవలే సత్యనారాయణ రూ.80,000 వెచ్చించి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. పాడిప్రాణిపై ఆధారపడి కుటుంబం నడిపిస్తున్న ఆయనకు ఇది తీరని నష్టంగా మారింది. “ఈ ఆవు ద్వారా వచ్చే పాల అమ్మకాలు మా ఇంటి జీవనాధారం. ఇప్పుడు అది లేకుండా పోవడంతో మా కుటుంబం గడవడం అసాధ్యంగా మారింది” అని బాధిత



రైతు కన్నీటి కణాలతో విన్నవించారు.రైతు బడక సత్యనారాయణ ప్రభుత్వాన్ని, ఉత్సాహవంతమైన దాతలను తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పశు వులబీమా, సహాయనిధులు, వ్యవసాయ శాఖ ద్వారా తక్షణ సాయం అందించాలని ఆయన కోరుతున్నారు. తక్షణ సాయం లేకుంటే కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే పరిస్థితి ఏర్పడినదని హితవులు పేర్కొంటున్నారు.

## సర్కిల్ 20 టౌన్ ప్లానింగ్ పై

# పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు..

**- అనుమతులు లేని అంతస్తులు సూర్యుడి కిరణాలు కుడా చేరుకోలేని సెల్లార్ లతో అక్రమ భవనాల నిర్మాణం..- ఈ అక్రమ భవనాలను పీజీ హాస్టళ్లకి అద్దెకిస్తున్న నిర్మాణదారులు.. - పీజీ హాస్టల్ వల్ల జనసాంద్రత పెరిగి పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవుతుంది..- కాలయాపన చేసేందుకు నోటీసులు ఇచ్చేసాం అంటున్నారే తప్ప చర్యలుకు నోచుకోవడం లేదు..- టౌన్ ప్లానింగ్ అధికారులకు కథలు చెప్పడంలో ఉన్న శ్రద్ధ పని మీదహో లేదు అంటున్నా ఫిర్యాదుదారులు..-అంతాఫీల్డ్ ఆఫీసర్ లైనా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ లకు చైన్ మాన్ లకి తెలుసు అంటున్న ఏసీపీ..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి %ొ%ఈ నియోజకవర్గం పేరు చెబితే రెండు తెలుగు రాష్ట్రాలలో తెలియని వారంటూ ఉండరు ఎందుకంటే తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక మూలం ఇక్కడ నుండే ఉంటుంది అని సందేహం లేకుండా ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు, ప్రపంచంలోని దిగ్గజ ఐటీ సంస్థలు మరియు ఎన్నో రకాల జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలు, మరియు ఆటోమొబైల్ కి సంబంధించిన షోరూమ్లు వివిధ రకాల వనరులకు అవకాశం ఉండడంతో దేశ నలుమూలలనుండి యువత ఉద్యోగరీత్యా శేరిలింగంపల్లి గచ్చిబౌలి చుట్టుపక్కల ప్రాంతాలలోనీ పీజీ హాస్టల్లో ఉంటూ ఉద్యోగాలు చేసుకుంటుంటారు, ఐతే గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు,సాఫ్ట్వేర్ పరిశ్రమలకు సమీపంలో ఉండడంతో పీజీ హాస్టళ్లకు డిమాండ్ బాగా పెరిగి, గృహ నివాస కాలనీలుగా ఉన్న కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ డిఎల్ఎఫ్ జేవి కాలనీ మజీద్ బండ ప్రభుపాద లేఅవుట్ గాయత్రి లేఅవుట్ లలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది, 200,గజాల స్థలంలో 5, 6, కొంతమంది 7, 8, అంతస్తులు కూడా నిర్మిస్తున్నారు, ఇక్కడ నిర్మాణాలు చూస్తే అసలు ఇక్కడ జిహెచ్ఎంసిహొ టౌన్ ప్లానింగ్ నిబంధనలు వర్తించవాహొ అనే సందేహం కలుగుతుంది, ఈ ప్రాంతాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఎక్కువగా ఉన్నందున అద్దెలు ఎక్కువగా వస్తాయని కొంతమంది బిల్డర్లు స్థానికులకు ఆశ చూపుతూ మీ భవనం ఎన్ని అంతస్తులు ఉంటే అంత ఎక్కువ మొత్తంలో అద్దె వస్తుందని అత్యాశ చూపించిహొ అక్రమాంతస్తుల నిర్మాణానికి ప్రలోభ పెట్టి, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల నుండిహొ అందరిని మీమే మేనేజ్ చేసుకుంటాం, ఎస్ ఎఫ్ టి, కి ఇంత అని రేట్లు మాట్లాడేసుకుని బిల్డర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులను మభ్యపెట్టి అక్రమంగా ఎన్ని అంతస్తులు నిర్మించుకున్న మమ్మల్ని ఎవరు అడ్డుకోలేరు ఆపలేరు అనే విధంగా, అనుమతులు లేని అనుమతులకు మించి అంతస్తులు సూర్యుడి కిరణాలు కూడా చేరుకోలేని సెల్లార్ లతో అక్రమ పీజీ హాస్టల్ భవనాలుహొనిర్మిస్తున్నారు,దీనితో జనసాంద్రతహొ పెరిగి పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవుతుండంతో పాటు భవిష్యత్తు లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతయని శ్రీరామ్ నగర్ రాఘవేంద్ర కాలనీ రాజరాజేశ్వరి కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్ల స్వార్థప్రయోజనాల కోసం స్థానికులు బలికావాల్సిందేనా, అని, శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 20, పరిధిలోనీ కొండాపూర్, రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీరామ్ నగర్, ఏ బ్లాక్, బి బ్లాక్, సి బ్లాక్, మసీద్ బండ ప్రభుపాద లేఅవుట్, గాయత్రి లేఅవుట్,లలోహొవిచ్చలవిడిగా వెలుస్తున్న ఆకాశ హార్మియలు టౌన్ ప్లానింగ్ అధికారులహొ నిర్లక్ష్య వైఖరికిహొ నిదర్శనంగా నిలుస్తున్నయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారూ. జిహెచ్ఎంసి అధికారులకు, హొస్థానికులు ఇది గృహ సముదాయ కాలనీలుహొ ఇక్కడ పీజీ హాస్టల్ లను అనుమతించవద్దు అంటూ ఎన్నోసార్లు నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన, ఫిర్యాదుదారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసు కి చెప్పులు అరిగేలా



తిరిగిన చర్యలు తీసుకోవడం లేదు, కాలయాపన చేసేందుకు నోటీసులు ఇచ్చేసాం అంటున్నారు తప్ప చర్యలుకు నోచుకోవడం లేదు అంటున్న స్థానికులు, పైగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ఫిర్యాదుదారులు నిలదీస్తే ఆ నిర్మాణం ఫలానా ఎమ్మెల్యే తోకచుట్టానిది అని, ఆ మంత్రి బావమరిదికి బావమరిది తమ్ముడిదీ అని కాకమ్మ కథలు చెబుతున్నారు అనిహొ ఫిర్యాదుదారులు వాపోతున్నారు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కథలు చెప్పడంలో ఉన్న శ్రద్ధ పని మీదహొ లేదు అంటున్నా ఫిర్యాదుదారులు,ముఖ్యంగా సర్కిల్ 20, పరిధిలోని అసిస్టెంట్ సిటీ ప్లానర్,ని అక్రమ అంతస్తుల నిర్మాణాల పట్ల ఏది అడిగినా తనకేమీ తెలియదు అంతా ఫీల్డ్ ఆఫీసర్ లైనా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ లకి చైన్ మాన్ లకి తెలుసు వారినే అడగండి అంటు విషయాన్ని దాటి వేస్తున్నారు, తప్ప చర్యలు తీసుకుంటాం అని మాత్రం అనడం లేదు ఒకవేళ సెక్షన్ ఆఫీసర్ నీ గట్టిగా ప్రశ్నిస్తే చర్యలు తీసుకున్నాం అని చెప్పుకోవడానికి చూపించుకోవడానికిహొ ఆ ఒక్క రోజు నిర్మాణ పనులను ఆపినట్టు చూపడానికి, గంప పలుగు పార తాపీలుహొ వంటి పనిముట్లను సీజ్‌హొ చేశామంటూ తాత్కాలిక చర్యలతోహొ రోజులు గడిపేస్తున్నారు తప్ప అక్రమంతస్తులను తొలగించేందుకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నహొ స్థానికులు..

## ఉప్పల్ గ్రామ శివారులో కారు బైక్ ఢీ





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఏప్రిల్ 20) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్- కన్నూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలకు వెళ్తే ఏడ్ల క్రాంతికుమార్ 35సంవత్సరాలు అను అతను తన అన్న ఎడ్ల కరుణాకర్ ను ఉద్యోగరీత్యా జమ్మికుంట లో ట్రైన్ ఎక్కించడానికి కమలాపూర్ నుండి బైక్ పై వెళ్తుండగా ఉప్పల్ మత్తడి దగ్గర ఎదురుగ వస్తున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం కుమారస్వామి కారు ఢీ కొట్టడం తో బైక్ పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే స్పందించి సీఐ హరికృష్ణ మరియు పోలీస్ సిబ్బంది క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు.

## ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు ను పరామర్శించిన రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి:ఆర్టిఐరాష్ట్ర కమిటీ సభ్యుడు కమలాకర్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,20 , (తెలంగాణ పత్రిక):ఇటీవల రోడు ప్రమాదము లో గాయపడ్డ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు ను మొగుళ్ళ పల్లి మండలం ఎల్లా రెడ్డి పల్లి గ్రామం లో ఆదివారం రోజున తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు ముఖ్య సలహాదారులు కల్వల కమలాకర్ రావు లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు సమాచార హక్కు చట్టాన్ని ప్రతీ గ్రామము లోకి తీసుకు వెళ్లిన వెంకటేశ్వర్లు రోడు ప్రమాదము లో గాయపడడం బాధాకరం అన్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

## 2025 బెస్ట్ యంగ్ లీడర్ కాంటెస్ట్ లో విజేతగా నిలిచిన మునిగల. సాంబులు..



మంగపేట, ఏప్రిల్,20(తెలంగాణ పత్రిక)మండలం లో మండల పరిసర ప్రాంత ప్రజలకు సేవనందించే మానవ సేవ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2025 బెస్ట్ యంగ్ లీడర్ ఎవరు..? అనే కాంటెస్ట్ను ఆన్లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించారు, ఈ కాంటెస్టో పాల్గొన్న యంగ్ లీడర్స్ లో అధిక ఓట్లు సాధించి ప్రధమ విజేతగా మునిగల సాంబులు నిలవగా, ద్వితీయ విజేతగా బసారికారి. నాగార్జున్ నిలిచారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మానవసేవ యూత్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ జై భీమ్ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో యువ నాయకుల పాత్ర ఎంతవరకు ప్రజలను ప్రభావితం చేస్తుంది, ఎంతమంది ప్రజలు యువ నాయకుల్ని అభిమానిస్తున్నారు, యువకులు ఈ సమాజానికి ఎంత అవసరం వారి పాత్ర ఈ సమాజంలో ఎంత ముఖ్యమో ఈ కాంటెస్ట్ ద్వారా యువ నాయకుల ప్రాముఖ్యతను తెలియజేసే ముఖ్య ఉద్దేశంతో ఈ కాంటెస్ట్ను నిర్వహించడం జరిగింది, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, వారందరికీ నా యొక్క ధన్యవాదాలు ..

## సిపిఎం కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన నాయకులు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 బోరు మోటర్ రిపేరు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన అమరచింతకు చెందిన గుడిసె శ్రీను సిపిఎం కార్యకర్త అకాల మృతికి ఆదివారం అమరచింతలో సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గుడిసె శీను మండలంలోని సింగంపేట బోరుబావి వద్ద మోటార్ ను రిపేరు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు సిపిఎం నాయకులు గోపి రమేష్ వెంకటేష్ ప్రగాఢ సానుభూతి నిలిపి మృతుడికి శ్రద్ధాంజలి ఘటించారు. గుడిసె రాజు సిపిఎం పార్టీలో కీలకంగా పని చేస్తూ మృతి చెందడం బాధాకరమని నాయకులు అన్నారు ఆయన మృతి చెందిన సిపిఎం పార్టీకి తీరనిలోటు అని నాయకులు అన్నారు ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చల్లని తల్లి ఆశీస్సులతో చేగూరు గ్రామం సుభిక్షంగా వికసిస్తోంది!

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మైసమ్మ తల్లి పండుగ వేడుకలకు హాజరు - మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలు - ఆధ్యాత్మిక పండుగల్లో పార్టీలకతీతంగా ప్రజలు ఐకమత్యంగా పాల్గొనడం హర్షణీయం - ఎమ్మెల్యే - గ్రామ దేవత పూజలు గ్రామ శ్రేయస్సుకు మార్గదర్శకాలు - మైసమ్మ ఆలయంలో హారతులు, ఆశీస్సులు**





నందిగామ మండలం, చేగూరు(తెలంగాణ పత్రిక) గ్రామాల్లో అరిష్టం నివారణ కోసం అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక ఆచార సంప్రదాయాలను పాటిస్తూ నిర్వహించే మైసమ్మ తల్లి పండుగ కార్యక్రమాలు ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఆదివారం జరిగిన వేడుకల్లో షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఐకమత్యంగా నిర్వహించారు. మైసమ్మ దేవాలయంలో వేదపారాయణం, మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక హారతులు సమర్పించి తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామ దేవతల పండుగలు రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా మన పూర్వీకుల ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటి పండుగలు గ్రామాలలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలబెట్టే దిశగా ఎంతో కీలకంగా మారుతున్నాయి. పీడా నివారణ కోసం, గ్రామాల అభివృద్ధి కోసం మన పూర్వీకులు ప్రారంభించిన ఆచారాలు ఇప్పటికీ కొనసాగడం ఎంతో శుభప్రదం."అనంతరం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆతిథ్యంగా ఎమ్మెల్యే శంకర్ మరియు ఇతర నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల నాయకులు, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, ఇతర మండలాల నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై మైసమ్మ తల్లి కృపకు నమస్కరించారు.చేగూరులో పండుగ శోభా, ప్రజల ఉత్సాహం, మరియు నాయకుల ఏకతా ఈ మైసమ్మ పండుగను మరింత విశిష్టంగా మార్చాయి.

# తొమ్మిదిరేకులలో జంగమ్మ మృతి - గ్రామంలో విషాదం

**- మానవత్వం చాటిన నాయకులు- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం- జంగమ్మ మృతికి రాజకీయ, ప్రజాప్రతినిధుల సంతాపం- బీఆర్ఎస్ నాయకుల తోడ్పాటురూ.11,000 సాయం**

షాద్‌నగర్, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):షాద్‌నగర్ నియోజకవర్గంలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కందెన జంగమ్మ (65) అనారోగ్యంతో శనివారం ఉదయం పరమపదించారు. ఆమె మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొన్న జంగమ్మ మృతి పట్ల గ్రామస్తులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తూ తమ మానవతా ధర్మాన్ని చాటుకున్నారు.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ రూ.5,000 ఆర్థిక సాయం అందించగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ నాయకులు, కార్యకర్తలు కలిసి రూ.6,000 మద్దతు అందజేశారు. "వారి కుటుంబం ఒంటరిగా అనిపించుకోకూడదు. మేమంతా వారి వెంటే ఉన్నాం" అని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పంది రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాగిళ్ల గోస్క నరసింహ, లాలమోని శ్రీరాములు, గోస్కి ఆంజనేయులు, నాగిళ్ల బాలయ్య, కుమ్మరి యాదయ్య,



చాపల జంగయ్య, లాలమోని శ్రీను, నాగిళ్ల బాలస్వామి, దాసరి నరసింహ, పోగుల మల్లేష్, దాసరి రవి, టీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.నేతలు మాట్లాడుతూ %-% "ఆవిడ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నాం. ఇలాంటి కష్టసమయాల్లో మానవత్వమే మన బలంగా నిలవాలి" అని పేర్కొన్నారు.

# చలో వరంగల్ రజితోత్సవ ప్రచారం ముమ్మరం

**- కార్పొరేటర్ నరసింహ యాదవ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 20 తెలంగాణ పత్రిక : టిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే వెన్ను ముక్క అని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలతో ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లోని 5వ రోజు చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ భారీ సభకు సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి మల్లికార్జున కాలనీ,ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తా వరకు వాల్ పోస్టర్ల ప్రచారం,వాల్ పోస్టర్ల అతికించు కార్యక్రమం నాయకులు,కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్



సయ్యద్ ఇజాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్,డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్,సీనియర్ నాయకులు కర్రి జంగయ్య,కుమ్మరి బాలరాజు,కోమటి బాలరాజు,కదిరి,బుర్రి యాదగిరి,పిట్ల రాజు ముదిరాజ్,రాజు గౌడ్,గుడి రాజు,అజీమ్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ భరత్‌నగర్ మాలబస్తీలో

# రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు

## పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లోని మురికివాడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు. డివిజన్‌లోని భరత్‌నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను రజిత పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాలబస్తీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇవే కాకుండా మరో రూ.1.60 కోట్లతో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్టుగా చెప్పారు. ఇవే కాకుండా డివిజన్‌లో మిగతా అన్ని కాలనీలలోనూ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మౌనిక , సల్ల ప్రభాకర్ రెడ్డి , గొరిగే మహేష్ ,రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బూత్కూరి మదన్ గౌడ్, కిషోర్, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వహీద్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు



# మణికొండలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,తెలంగాణ పత్రిక..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా మణికొండ కాకతీయ సేవ సమితి చంద్రబాబు జన్మదిన వేడుకలను మణికొండ పంచవటి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గతంలో హైదరాబాద్ ను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాడని,ఆయన అభివృద్ధి నేటికీ మనం చూస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ జన్మదినం వేడుకల్లో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి , గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ , మణికొండ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు కమ్మ బ్రహ్మాజీ ,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్,నాయకులు శ్రవణ్ కుమార్ , లక్ష్మియ్య , విజయ్ రెడ్డి,కాకతీయ సేవ సమితి నాయకులు లక్ష్మీనారాయణ, మాల్యాద్రి నాయుడు, తదితరులు పాల్గొని ఎన్టీఆర్కు నివాళులు అర్పించి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు...

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 75 వ శుభాకాంక్షలు తెలిపిన పద్ధతి శేఖర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా చిలుకనగర్ లోని బిరప్పగడ్డ లోని టీడీపీ కార్యాలయంలో పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జాల శ్రీనివాస్,ఓబయ్య, జంగారెడ్డి,నర్సిరెడ్డి,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) శిల్పారామం సత్య కృష్ణ కూచిపూడి కళా నిలయం సంయుక్త నిర్వహణలో శ్రీరామ నాట్య అర్చన అనే కార్యక్రమం మినీ శిల్పారామం ఉప్పల్లో 20 ఏప్రిల్ 20 25న నిర్వహించడం జరిగింది కూచిపూడి సంప్రదాయ భాగవతులు తాడేపల్లి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించు కార్యక్రమంలో ప్రప్రథమంగా శ్రీరామ సంగీత విభావరి జరుగుచున్నది తదుపరి బాల రామాయణం అనే పేరుతో చిన్నపిల్లలతో ప్రముఖ నాట్యా గురువులు కూచిపూడి సంప్రదాయ భాగవతులుప్రదర్శించబడిన బాల రామాయణాన్ని ఈనాడు సంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడును ముందుగా పూర్వ రంగంతో ఈ కార్యక్రమం మొదలయ్యి రంగస్థలాని సిద్ధిపరచటం దేవత ఆహ్వానము శాంతి వచనాలు.. గణపతి ప్రార్థన అంబ ప్రార్థన తో మొదలయ్యి శ్రీరాముడి జనన వృత్తాంతం నుంచి శ్రీ రామ కళ్యాణం వరకు అనేక ఘట్టాలతో ఈ కార్యక్రమం అధ్యంత ఆకట్టుకుంటుంది దాదాపు 40 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు శ్రీరామచంద్రునిగా.. సమన్విత సీతగా ఆద్య కృష్ణ విశ్వామిత్రుడిగా వశిష్టుడిగా హంసినిలక్ష్మణుడిగా హాసిని



హనుమంతుడిగా కుష్వంత్ రావణాసురుడిగా జ్యోతిక తాటకి మారీచ శుభవులుగా శ్రీ వైష్ణవి ,సృజన రాజులుగా వంశిత జనకుడిగా మనస్వి వారి వారి పాత్రలను సందర్భోచితంగా పోషించారు... అత్యంత ప్రేక్షకుల్ని సమ్మోహన పరిచారు ఈ కార్యక్రమంలో నర్తకులుగా సకులుగాదాదాపు 40 మంది చిన్నారి పాల్గొన్నారు, కార్యక్రమ నిర్వాహకులు ప్రశంసా పత్రం శాలువాతో సత్కరించారు.

# తలకొండపల్లి లో ఘనంగా "జర్మియ" పంతులు పదవి విరమణ సన్మాన కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) ఎంఈఓ చాప్లా నాయక్, జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ పెరుమండ్ల లలితమ్మ హెడ్మాస్టర్ ఝాన్సీ మేడం పాఠశాల బృందం ఆధ్వర్యంలో ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ గణితం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన "ఇమ్మడి సుందరం జర్మియ" పంతులు తన బోధనలతో విద్యార్థుల మన్నలను పొంది తనకంటూ ఒక పేరు ప్రతిష్టలు సంపాదించుకొని విజయవంతంగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఎం ఈ ఓ చాప్లా నాయక్ తలకొండపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ, ఝాన్సీ మేడం పాఠశాల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి నాయకులు విద్యార్థులు అభిమానులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని వారికి సన్మాన కార్యక్రమం శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా పూలమాల శాలువలతో సత్కరించారు వారు ఉద్యోగ రీత్యా నిబద్ధతతో ఆదర్శప్రాయుడిగా తనదైన శైలిలో పాఠశాల విద్యార్థులకు చేసిన సేవలను కీర్తిస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారి జీవితం సాఫీగా సాగాలని కొనియాడారు

# జూబ్లీహిల్స్ పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి – సంక్షేమం జరగాలని ఆదివారం నాడు ఆదివారన్నాడు జూబ్లీ హిల్స్ లోని శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ . అనంతరం వచ్చిన నాయకులకు మధ్యాహ్నం భోజనం విందు ఏర్పాటు చేశారు. మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి , గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజు , నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ , నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాల్ రెడ్డి, ఏర్పుల కుమార్, లక్ష్మిశ్రీ , మాజీ కౌన్సిలర్స్ బుదోళ్ల కావ్య శ్రీరాములు ,



యాలాల లావణ్య నరేష్, శైలజ, నాయకులు శ్రవణ్ కుమార్ , లక్ష్మయ్య,విజయ్ రెడ్డి, శివగంగా తదితరులు శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు...

# ' ఫైర్' పోటీల్లో కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు ఉత్తమప్రతిభకనబర్చారు.వ్యాసరచన పోటీల్లో లక్ష్మీమేఘన (9వ తరగతి), డ్రాయింగ్ పోటీల్లో వైభవి(7వ తరగతి) విజేతలుగా నిలువగా, సీపీ సాయి చైతన్య మెమెంటోలు అందజేశారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రామోజీరావు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు కో కరికులర్ ఆక్టివిటీస్ పై శ్రద్ధ పెంచుకొని ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ దిగంబర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బీడీ కార్మికులకు చేతినిండా పని కల్పించాలి

కామారెడ్డి ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో గల ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు విడి కంపెనీల యజమానులు ఏప్రిల్ మాసం నుండి పెరిగిన కరుబత్యం చెల్లిస్తూ వారికి ప్రతి నెల 26 రోజులు చేతినిండా పని ఇవ్వాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యం డిమాండ్ చేశారు ఈ మేరకు ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో పలు బీడీ కారా□నాలలో సత్యం పర్యటించారు కారా□నాలలో పర్యటించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు కొన్ని బీడీ కంపెనీలు ఆదివారాలు సైతం కారా□నాలు నడుపుతున్నారని దానివల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు టెలిఫోన్ శివాజీ బీడీ కంపెనీలు కార్మికులకు చేతినిండా పని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పెరిగిన కరువు భత్యం ఈ నెల నుండి అమలు చేయాలని లేనియెడల కార్మికుల సహాయంతో పెద్ద ఎత్తున ఆందోళన చేయబడతామని ఆయన అన్నారు కార్మికులకు వెయ్యి బీడీలకు సరిపడా ఆకు తంబాకు మూడు సరుకులు అందించాలని నాణ్యమైన ఆకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వము అర్హత కలిగిన బీడీ కార్మికులందరికీ జీవన భృతి మంజూరు చేసి ఎన్నికలకు



ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సొంత గృహాలు సైతం నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

# మానవతా విలువలు కలిగి న మానవులు మెలగాలి

**- శ్రీనివాస్ సాప**

కామారెడ్డి ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)యేసుక్రీస్తు బోధలు మానవాళికి అనుసరణీయం అని రెవరెండ్ సాప శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ఆదివారం గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో, జీఎఫ్ఎం ప్రేయర్ హాల్ లో యేసు క్రీస్తు పునరుద్దానపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు మానవాళి ఆత్మ రక్షణకై మరణించి సమాధి చేయబడి మూడవ దినమున పునరుత్థానుడైన సందర్భంగా ఆయన సిలువ మరణ, స్థానపు త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రెవరెండ్ సాప శ్రీనివాస్ యేసు క్రీస్తు పునరుత్థానపు ప్రత్యేక సందేశాన్ని అందించారు. యేసు క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములోనుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను సిలువకు అప్పగించుకొని,ఆయన ప్రజలకు విమోచనము కలుగునట్లుగా విమోచన క్రయధనముగా సిలువ మరణం పొంది, మూడవ దినమున సమాధి నుండి పునరుత్థానుడై మరణము గెలిచినందున మానవాళికి శుభోదయం కలిగింది వివరించారు. మానవాళి ఇహలోక సంబంధమైన దురాశలను, శరీర ఆశలను, శరీరక్రియలను, ప్రాచీన స్వభావమును, విడిచిపెట్టి మానవతా విలువలు కలిగి కోటి మనిషిని ప్రేమిస్తూ ఆత్మీయంగా పునరుద్దానం కావాలని, బైబిల్ బోధలు అనుసరించి మానవతా దృష్టితో మనుషులందరూ మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, జ్ఞాన్ కుమార్, రాజ్ కుమార్, మోహన్ రెడ్డి కమల, మార్కు మరియమ్మ, రాజు రిభికా, రాజయ్య పున్నమ్మ, భాగ్యమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఫైనాన్స్ యజమానుల వేధింపులు

కామారెడ్డి ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా లో ప్రైవేట్ ఫైనాన్స్ సిబ్బంది వేధింపులు రోజుకు పెరుగుతున్నాయి జిల్లాలో ఎక్కడో ఒకచోట బాధితులను చూడడం అవమానపరచడం జరుగుతూనే ఉన్నాయి కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని టెక్రాల గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులు ను ఇంటికి తాళం వేస్తామని ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది ఆదివారం బెదిరించారు బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మద్దికుంట స్వామి మద్దికుంట పోచయ్య అనే అన్నదమ్ములు 2023 అక్టోబర్ నెలలో ఇంటిపై ఒక్కొక్కరు మూడు లక్షల చొప్పున కామారెడ్డి పట్టణంలోని ఒక ఫైనాన్స్ కంపెనీలో రుణాలు తీసుకున్నారు ప్రతినెల ఈ అమ్మాయి చెల్లిస్తూ వచ్చారు గత మూడు నెలలుగా అరటిగా ఇబ్బందుల అనారోగ్య కారణంగా ఈఎంఐ ఇల్లు చెల్లించలేకపోయారు దాంతో కంపెనీ సిబ్బంది తరచుగా బాధితుల ఇంటికి పనిచేస్తున్న చోటికి వెళ్లి ఇబ్బందులకు గురి చేశారు రెండు



రోజుల క్రితం ఈఎంఐ చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని బెదిరించారు దానితో బాధితులు పోలీసులను ఆశ్రయించారు తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులు కోరుతున్నారు

# ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలి

**- అడుగంటిన బోరు బావులు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి, ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ఎండలు రోజురోజుకు తీవ్రమవుతుండడంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా బోరు బావులు ఎండిపోయి ప్రజలకు త్రాగు నీటి కష్టాలు ఎక్కువ అయ్యాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలని కామారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ శాఖ తరపున కోరుతున్నామనీ ఆయన అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష సమావేశాలు నిర్వహించడం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు ప్రజలు నీటి కోసం కష్టపడుతూనే ఉన్నారని, రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని కామారెడ్డి పట్టణంలో నీరు దొరకక ఇండ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లే



పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలకు వెళ్తే అక్కడ సైతం నీటి కష్టాలే ఉంటున్నాయని, గ్రామాలలో బోరు బావులు సైతం ఎండిపోయి నీటికి ఇబ్బంది కలుగుతుందని, దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణ చేసి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట గౌడ్, మోతీరాం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో హొటళ్లు, లాడ్జిలలో పోలీసుల తనిఖీలు..

బాపట్ల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ తుషార్ డూడీ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిని కట్టడి చేయడానికి జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న 75 హొటళ్లు, లాడ్జిలు, దాబాల్లో శనివారం విస్తృతంగా సోదాలు చేశామని చెప్పారు. రాత్రి 9 గంటల నుంచి 10 గంటల వరకు ఆకస్మికంగా జరిపిన ఈ సోదాలలో లాడ్జిలు, హొటళ్ల రికార్డులను పోలీసులు పరిశీలించారు. బస చేసేవారి గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ఆ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తెలిపారు.నేరాలకు పాల్పడే వారు, బెట్టింగ్ లు నిర్వహించే వారు, గంజాయి సేవించే వారు, ఇతర పలు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు సహజంగా తాత్కాలిక ఆవాసం కోసం వీటిని ఎంచుకుంటారన్నారు. అటువంటి వాటికి చోటివ్వ వద్దనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- పిఎసిఎస్ చైర్మన్ సదాశివారెడ్డి**

ఎల్లారెడ్డి, ఏప్రిల్20(తెలంగాణ పత్రిక):వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ సదాశివారెడ్డి కోరారు.ఆదివారం గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిడిసి చైర్మన్ ఈర్షదుద్దీన్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు.రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద



ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ బైరయ్య,సహకార సంఘం డైరెక్టర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కురుమ సంఘ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 20:నిజామాబాద్ నగరంలోని విక్లి మార్కెట్ కురుమ సంఘ బ్యాంకెట్ హాల్ ను ఆదివారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రారంభించారు.షబ్బీర్ అలీ మాట్లాడుతూ...కురుమ సంఘం సభ్యులు నూడా చైర్మన్ కేశ వేణు బాంకెట్ హాల్ నిర్మించడాని కష్టపడి సహాయం చేయడం ఎంతో సంతోషామైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,బాపూజీ వక్తనాలయం భక్తవత్సలం,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్కార్ విజయానందుకు ఉత్తమ వైస్ చైర్మన్ ప్రశంస పత్రం

**- అందజేసిన జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20 జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటన లో భాగంగా జోన్ 12 యొక్క సమావేశం హైదరాబాద్ లో నిర్వహించడమైనది..2025 కార్యక్రమాల వివరాలు మరియు తదిర అంశాలపైన సమావేశం నిర్వహించడమైనదిదీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేసినారుజిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందచేయడమైనది.కార్యక్రమం లో జోన్ చైర్మన్ డి.వి.స్.పి. గుప్తా, జాతీయ మరియు జోన్ అధికారులు మనోజ్ , వినయ్ మెహతా, ప్రశాంత్, నవీన్ చావ్లా, శ్యాంసుందర్, శ్రీనివాస్, రాధాకృష్ణ, విశాఖ మాశంకర్, మాజెట్టి నవీన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటన లో భాగంగా జోన్ 12 యొక్క సమావేశం హైదరాబాద్ లో నిర్వహించడమైనది..2025 కార్యక్రమాల వివరాలు మరియు తదిర అంశాలపైన సమావేశం



నిర్వహించడమైనదిదీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేసినారుజిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందచేయడమైనది.కార్యక్రమం లో జోన్ చైర్మన్ డి.వి.స్.పి. గుప్తా, జాతీయ మరియు జోన్ అధికారులు మనోజ్ , వినయ్ మెహతా, ప్రశాంత్, నవీన్ చావ్లా, శ్యాంసుందర్, శ్రీనివాస్, రాధాకృష్ణ, విశాఖ మాశంకర్, మాజెట్టి నవీన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 20 :నిజామాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ 21 చెక్కులను దాదాపు 20లక్షల రూపాయలు లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీమాట్లాడుతూ...నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందనీ అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా.నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం.రుణమాఫీ చేసి



చూపించాం.రైతు భరోసా అందిస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 20:నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తరపున ప్రజా ప్రభుతకు పండితుల కృతజ్ఞత సభ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారుషబ్బీర్ ఆలీ ని ఘనంగా సన్మానించిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయులు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..భాషా పండితుల 30 సంవత్సరాల కోరిక నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనెరవేరింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకుని జీతాలు ఇస్తున్నాం. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులు నెట్టిన ఎంతో కష్టపడి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళు _న్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చాం



రాష్ట్రంలో నేటి వరకు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం.రాబోయే విద్య సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే వారికి నాయకుల సహకారం ఉంటుంది.ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకారం అందించి విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది ఈ విషయం ప్రజల్లో తీసుకెళ్లాలి అన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా రైల్వేస్టేషన్ నుండి బస్టాండ్ రోడ్..పోలీస్ బాస్ "నిఘా" ఎక్కడ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 20నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు రెడ్ లైట్ ఏరియాగా మారినట్లు కనిపిస్తోంది. ఈ రోడ్డు అంధకారంగా ఉండటం అసాంఘిక కార్యకలాపాలకు కలిసివస్తుంది. ఈ రోడ్డు గుండా వెళ్లే దారిలో మాయ లేడీలు యువకులను, పురుషులను అటకాయించి, వారిని మాయ మాటల్లో దింపి మోసం చేస్తున్నారు. హరిత హెూటల్, కాంప్లెక్స్, మయూరి హెూటల్, ఎస్ బి ఐ బ్యాంకు, రిలయన్స్ స్మార్ట్ స్టోరీస్, బస్టాండ్ వరకు రోడ్డు పక్కన కాపు కాసి కుర్చుంటున్నారు ఈ మాయ లేడీలు. ఈ రోడ్డ వెంట వెళ్తున్న సామాన్య ప్రజలు వీరి చిల్లర వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్ నుండి నడుచుకుంటూ వెళ్తున్న ప్రయాణికులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. వీరు ఏదో షాకింగ్ కోసం వచ్చినట్లు చేతుల్లో ఓ క్యారీ బ్యాగో, చేతి సంచో పట్టుకుని రోడ్డు పక్కన నిలబడి కొందరు, కూర్చుని మరి కొందరు యువకులు, పురుషులను అటకాయించి, మాయమాటలు చెప్పి తమకు సంబంధించిన వారి ఆటోలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి డబ్బులు, విలువైన వస్తువులు లాక్కోవడం ఎదురు తిరిగితే దాడులకు పాల్పడటం లాంటి చర్యలకు దిగుతున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు నగరంలో జరిగాయి. వీరి చేతిలో మోస పోయిన వారు పరువు పోతుందని బయటకు చెప్పుకోవడం లేదని తెలిసింది. రాత్రి ఏడు అయిందంటే చాలు ఈ రోడ్డులో మహిళలు ఒంటరిగా నడవాలంటేనే భయపడే స్థితి ఏర్పడింది. రోడ్డుపై వెళ్తున్న మహిళల పట్ల కొందరు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. మాయ లేడీల గురించి నిజామాబాద్ పోలీసులకు తెలియదనుకుంటే పోరపాటు. పోలీస్ వాహనం కనపడగానే అటు ఇటు వెళ్తున్నాట్లు నటించడం వారి అలవాటు. కొత్తగా వచ్చిన పోలీస్ కమిషనర్ రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు రోడ్డు పక్కన నిలబడి అసభ్యంగా ప్రవర్తిస్తున్న మాయ లేడీల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.పోలీస్ బాస్ "నిఘా" ఎక్కడ అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ కమీషనర్ ఏం చేస్తారో చూడాలి.

# పలు మండలంలో గ్రామ గ్రామాన వాల్ పెయింటింగ్

చలో వరంగల్ అంటూ గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం..బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల వార్షికోత్సవం సందర్భంగా వరంగల్ వేదికగా తుంగతుర్తి గ్రామంలో ఈనెల 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరుగబోయే బిఆర్ఎస్ పార్టీ రాజోత్సవ సభకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ పిలుపు మేరకు బోథ్ నియోజకవర్గం లోని గుడిహత్నూర్, ఇచ్చోడ ఉట్నూర్, బోథ్, నేరడిగొండ సిరికొండ, తలమడుగు, బజార్హత్నూర్ మండలలు సిద్ధం అవుతున్నాయి.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మాజీ గ్రామ సర్పంచ్ సమాజ సేవకులు.. పవార్ రవినాయక్ గారు గ్రామ గ్రామాన వాల్ పెయింటింగ్ వేయిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు...ఈ




సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు. నాయకులు. పెద్ద ఎత్తున్న పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు..

# మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైఫై సెంటర్ ప్రారంభం...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 20 :- బోథ్ పట్టణ కేంద్రం లో గ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం వద్ద మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైఫై నీ లయన్స్ యూత్ సభ్యులతో ప్రారంభం చేశాం అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ తెలిపారు చైర్మన్ మాట్లాడుతూ ఈ వై ఫై సెంటర్ ను ప ఉద్యోగ నోటిఫికేషన్ మరియు యువత కి ఇంటర్నెట్ అవసరం ఉంటే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం వద్ద (యూసర్ నేమ్,,పాస్ వర్డ్) నోటీస్ బోర్డ్ లో ఉంటుంది అని కావున ఈ అవకాశం ను వినియోగించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ యూత్ సభ్యులు దీపుల



సాయి కుమార్,తూము సాయి,నరంశెట్టి సాయి తేజ, యువకులు తదితరులు పాల్గొన్నారు.ం

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 20 :- బోథ్ మండలంలోని కూచులాపూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గత ఆరు సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ ఈ ఏడాది బోథ్ మండలానికి కేంద్రానికి బదిలీపై వెళ్తున్న పడిగెల రజిత హనుమాన్లు శనివారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు ప్రమీల కమిటీ సభ్యులు గ్రామస్తులు అందరు కలిసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాల ఉపాధ్యాయులులతో గ్రామస్తులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి కూచులాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ నిర్వహిస్తున్న పడిగల రజిత ఎందరో మంది విద్యార్థులు విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది కస్తూరిబా మోడల్ పాఠశాల తదితర పాఠశాలకు ఎంపికయ్యారని గత ఆరు సంవత్సరాల నుంచి ఆమె విద్యార్థులు కానీ అందించిన విద్య మరువలేదని పలువురు ఉపాధ్యాయులు గ్రామస్తులు కొనియాడారు.. ఈ సందర్భంగా పడిగల రజిత 28 00 వందల రూపాయలు సొంత డబ్బులతో పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆటల ఆడే



సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధనుర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చౌపాడే హాజరయ్యారు. అనంతరం ఐదో తరగతి పాఠశాల చదువుకున్న విద్యార్థులకు వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు రణధీర్ సిఆర్పి రమేష్ పంచాయతీ కార్యదర్శి అశోక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రమీల అంగన్వాడీ టీచర్ కళావతి కవిత మీనా పాఠశాల సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయద్దు..

### - రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి.....

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 20 :-గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి క్రీడల్లో వారిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు స్పోర్ట్స్ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలోనీ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా స్కూల్లో ఉన్న సమస్యలను స్వయంగా డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు.స్పోర్ట్స్ పాఠశాలలోని విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆ దిశగా వారికి సౌకర్యాలు కల్పించడంలో వెనకడుగు వేయద్దని అన్నారు.హాస్టల్ ను జిమ్ ను సందర్శించిన ఆయన కావలసిన సౌకర్యాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డికి విన్నవిస్తానని స్పష్టం చేశారుఆయన వెంట యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి,జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్,యువజన కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గోడే అవినాష్,కిసాన్ కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గాన్ శ్యామ్,మాజీ సర్పంచ్ రూప్ రావు,రమేష్ పటేల్ యువ నాయకుడు ఠాక్రే సాగర్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్

### - ఉచిత డ్రైవింగ్ శిక్షణ.. ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 20 :-ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో ఐటిడిఎ ఉట్నూర్ వారు టీజీఎస్ఆర్టీసీ ఆదిలాబాద్ వారు ఏర్పాటు చేసిన హెవీ డ్రైవింగ్ శిక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క స్థానిక ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఎంపీ నగేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..రాష్ట్రంలో అట్టడుగు వెనుకబడిన ప్రాంతాల్లో ఆదిలాబాద్ జిల్లా అని ఇక్కడ గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఐటిడిఎ ఉట్నూర్ వారు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతియువకుల కోసం



రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకి ఉపాధి కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారు మరియు జిల్లా అధికారులు ఐటిడిఎ పీఓ గారు మరియు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మందమర్రి లో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్ ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక )మందమర్రి పట్టణంలోని పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యమ్రం ఘనంగా జరిగింది. ఈ కార్యాలయాన్ని చెన్నూర్ శాసనసభ్యులు జి. వివేక్ వెంకటస్వామి పాలు పొంగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారుప్రజల లో ఉన్నత రాజకీయ విధానాలను తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంత అభివృద్ధి, యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి



ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యాలయం ద్వారా ప్రజల అభిప్రాయాలను ప్రతినిధుల వరకు చేరుస్తామని చెప్పారు.

# కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయండి

### - టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ డిమాండ్

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక) విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందించాలంటే కామన్ స్కూల్ విద్యా విధానమే పరిష్కారమని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్ వెల్లడించారు. టి పి టి ఎఫ్. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమా నాథ్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో పలు రకాల పాఠశాలలను నెలకొల్పి అంతరాలు కలిగిన విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారానే విద్యారంగంలో అసమానతలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న పాఠశాలలను రద్దు చేయాలని ప్రైవేటు పాఠశాలల వ్యవస్థను రద్దు చేసి విద్యార్థులందరికీ సమానమైన విద్యను అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 56 పాఠశాలలకె వేలకోట్లు నిధులు కేటాయించి వేలాది పాఠశాలల అభివృద్ధికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదన్నారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అన్ని యాజమాన్యాల కింద ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పెండింగ్ లో




ఉన్న డి ఏ ఇతర బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పి ఆర్ సి కమిటీ రిపోర్టులను బహిరంగ పరిచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమానాథ్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విద్యా రంగంలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలుగూరి కిషన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వికుర్తి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, దబ్బెడ హనుమాన్లు, మందాడి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, జిల్లా కార్యదర్శి పార్వతి తిరుపతి, తాళ్లపల్లి శ్రీధర్, మైలారం తిరుపతి, చకినాల రామచంద్రం, ఎడ్ల కృష్ణ చైతన్య, బుస రాజేందర్, చకినాల భాస్కర్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, రమేష్ రెడ్డి, రాంప్రసాద్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరవీరులకు జోహార్..

### - జై కుమ్రం భీమ్..బి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 20 :-ఆదిలాబాద్ జిల్లా లోని ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ,ఎమ్మెల్సీ దండే విఠల్ ,ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ,ఎంపీ నగేశ్, గిరిజన శాఖ చైర్మెన్ కోట్నాక్ తిరుపతి మాజీ ఎంపీ సోయం బాపు ,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ...2021 ఆగస్టు 8న ఇంద్రవెల్లి అమరవీరుల పోరాట స్ఫూర్తితో 'దళిత గిరిజన దండోరా' సభతో కేసీఆర్ గారి మీద నాటి పీసీసీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమరశంఖం పూరించి ఇందిరమ్మ రాజ్య స్థాపనకు బయలుదేరారు.ఇంద్రవెల్లి అమరవీరుల పోరాట స్ఫూర్తితో అసెంబ్లీ ఎన్నికల ముందు సమరశంఖం పూరించిన రేవంత్ రెడ్డి . అభివృద్ధిలో అట్టడుగునున్న ఆదిలాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలుపడానికి ఇక్కడి నుంచే అభివృద్ధి శంఖారావం పూరించడం మనకు ఎంతో గర్వకారణం. జిల్లాలోని ఆదివాసీ గూడేల్లోని పేదలకు కూడు, గూడు కల్పించే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షానే



నిలుస్తుంది.అమరవీరుల స్తూపంతో పాటు నాగోబా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. నేడు ఆ మాటను నిలబెట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తోంది.అమరవీరుల స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు చేపట్టడం చారిత్రాత్మకమం.అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా తీర్చిదిద్దేందుకు రూ. 97.లక్షలు కేటాయించిన ముఖ్య మంత్రి కి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు







తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదివారం టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు కాడారి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు హాజరై కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి, చంద్రబాబు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలందించాలని దేవుణ్ణి ప్రార్థించమన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడం దత్తాద్రి, పయ్యావుల లక్ష్మణ్, గ్యాద సత్తయ్య, గుంటి అంజయ్య, పంజ బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ తదితరులు ఉన్నారు.

## జాట్ సినిమాలో నటించిన జలంధర్ ను సన్మానించిన ప్రసన్న హరికృష్ణ



కొడిమ్యాల ఏప్రిల్ 20.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి జలంధర్ జాట్ సినిమాలో రైతు పాత్రలో నటించిన యువకుడిని ప్రసన్న హరికృష్ణ శాలువాతో సన్మానించారు. వారు అనంతరం మాట్లాడుతూ జాట్ సినిమాలు రైతు పాత్రలో నటించి చాలా ప్రతిభ కనబరిచినారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, అసోసియేట్ డైరెక్టర్ బొజ్జ పవన్, మహేష్, నాయకులు సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేష్, కొత్తూరు స్వామి, అబ్దుల్ షకూర్, కాయిత రాజు, గరిగంటి మల్లేశం, పిట్టల శ్రీనివాస్, కాసారపు తిరుపతి, రమేష్, అరవింద్ తదితర నాయకులు ఉన్నారు.

## దేవేందర్ యాదవ్ ను సన్మానించిన ప్రవీణ్ కుమార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన కొక్కు దేవేందర్ యాదవ్ జాతీయ యాదవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందున ఆదివారం రోజున ఆయనను జాతీయ మానవ హక్కుల ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ వర్కింగ్ కమిటీ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే వ్యక్తులకు సమాజంలో సమస్య పట్ల అవగాహన కలగడం ద్వారా ఇలాంటి స్థానం దక్కుతుందని పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్రంలో యాదవ హక్కుల కోసం పోరాడటంలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో కూడెల్లి భరత్ కుమార్,గౌరనేని ప్రసాద్ రావు, అల్లనూరి పరుశరాములు, జూకంటి వెంకటరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పునర్నిర్మాణంలో దర్గాకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి

**- బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు.**

వేములవాడ, ఏప్రిల్, 20, తెలంగాణ పత్రిక.వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్ కు దర్గాకు ప్రత్యేక స్థలం కేటాయింపు పై బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మీడియా ద్వారా విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 400 కోట్ల రూపాయలతో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధపడింది ఇట్టి అభివృద్ధిలో భాగంగా దేవాలయం అంతర్ ప్రాంగణంలో కొన్ని కట్టడాలను తొలగించి దేవాలయ ప్రాంగణ విస్తరణ అనంతరం తిరిగి పున ప్రతిష్ట చేయడానికి సిద్ధపడినట్లు ప్రభుత్వ పెద్దలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. వేములవాడ దేవాలయం మహా పుణ్యక్షేత్రమైనది స్థల పురాణం శాసనాల ప్రకారం వేద పండితులు నియమి నిష్ఠలతో యజ్ఞ హెూమాలతో వేదమంత్రోచరణతో దేవాలయాన్ని చాలక్యుల కాలంలో దేవాలయం నిర్మించి స్వామి వారి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది ఇంతటి వైభవోపేతమైన దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. రానురాను స్వామివారిని నమ్మకంతో లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున దేవాలయ విస్తీర్ణం పెంచుతున్నప్పుడు ఆ దేవాలయంలో అంతర్ ప్రకారాలను కొన్ని నిర్మాణాలను తొలగిస్తున్నప్పుడు ఒక దురుద్దేశంతో కోట్లాదిమంది హిందువులు పూజించే ఆ పరమశివునికి ప్రతిరూపమైన లింగాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి యొక్క దర్గాను కూడా విస్తీర్ణంలో భాగంగా తొలగించి తిరిగి దేవాలయ విస్తరణ అనంతరం నిర్మించుకోమని లేదా ఆలయం బయట రెండు మూడు గంటల స్థలం కేటాయించి ఆ దర్గా నిర్వహణ జరుపుకోమని ఆ దర్గా నిర్వహణ చేసుకునే కుటుంబానికి



సూచన చేయవలసిందిగా మనవి చేస్తూ. ఎందుకంటే ఆ దర్గాలో ఉన్న సమాధి వద్ద చాలా సందర్భాల్లో మాంసాహారం నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది కనుక దానివల్ల దేవాలయ పవిత్రత దెబ్బతింటుంది కనుక దీనిపై ప్రభుత్వం వెంటనే ఆలోచించి అందరి పక్షాన ఒకే రకమైన వ్యవహారం చేయాలని దేవాలయ అభివృద్ధికి నిర్మొహమాటంగా సహకరించే కోట్లాది హిందువుల మనోభావాలను గౌరవించాలని కేవలం దేవాలయం పట్ల వివక్షత చూపకుండా అభివృద్ధిలో భాగంగా దర్గాను కూడా తరలించి దేవాలయం మరింత విస్తరణ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని మనవి చేస్తూ మీడియా ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము అన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న దిద్యాల జయమ్మ

శంషాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ లోని పెద్దతుప్ర గ్రామములో ప్రతి సంవత్సరము నిర్వహించే శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహింపబడింది ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారితోపాటు మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు , ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా , గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్ , సెగు అశోక్ , బిక్యా నాయక్ , మాజీ-వార్డు సభ్యుడు టి దాసు, ఉపాధ్యక్షుడు జయం రాజు, అంకం రాములు ,అంకం కుమార్ , అంకం రవి , గోవింద్ , అంకం ప్రవీణ్ గ్రామస్థులు నాయకులు తధితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతి అతీతమా?

రాష్ట్ర ప్రభుత్వ శాసనసభలు ఆమోదించిన తీర్మానాలపై అంగీకార ముద్ర వేయటానికి గవర్నర్లు అనిశ్చితమైన అంతులేని ఎడతెగని జాప్యం చేయడం రాజ్యాంగం 200 అధికరణం ప్రకారం చెల్లుబాటు కాదని మాత్రమే సుప్రీంకోర్టు చెప్పింది. కాలవ్యవధి అంటూ పేర్కొనడం తప్పనిసరిగా పాటించాల్సిన న్యాయ సూత్రం. ఈ వ్యవహారం రాష్ట్రపతితో కూడా ముడివడి ఉన్నందున ఆయన కూడా ఒక కాలవ్యవధి పాటించాలని మాత్రమే సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. అంతేకానీ ఆమోదం తిరస్కారంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. రాజ్యాంగపరమైన సందేహాలపై సంప్రదింపులకు తమ సేవలు అందుబాటులో ఉంటాయని కూడా చెప్పింది. ఇది రాష్ట్రపతికి గౌరవం తప్ప తక్కువ చేయటం కాదు. ఉపరాష్ట్రపతి స్థాయిలోని వ్యక్తి దీన్ని రాష్ట్రపతికి ఆదేశించడం అని చెప్పడం నిజంగా అర్ధరహితం. తెలంగాణ ఎమ్మెల్యేల కండువా మార్పు కేసుపై విచారణ సందర్భంలోనే సుప్రీంకోర్టు తమకు ఏ

# మాల్ గ్రామపంచాయతీకి కేంద్ర పంచాయతీరాజ్ అవార్డు

**-ఆత్మ నిర్భర్ స్పెషల్ అవార్డుకు ఎంపిక**

**-హర్ష వ్యక్తం చేసిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి మండల అధికారులకు కృతజ్ఞతలు:-కార్యదర్శి రాజు**

**-తెలంగాణకు ఆదర్శం యాచారం మండలం రూ.1 కోటి పారితోషికం**

యాచారం ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక):-జాతీయ స్థాయిలో యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికయింది.ఆత్మ నిర్బార్ విభాగంలో ఎంపిక చేసినట్లు యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రూ. కోటి రూపాయలు నగదు పారితోషికం కేటాయించినట్లు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశంలో గ్రామ పంచాయతీలకు పనితీరుపట్టి వివిధ కేటగిరీలో ఎంపిక చేసి ఉత్తమ గ్రామపంచాయతీలుగా ప్రకటిస్తారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలో మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు,అందుకోవడం ఆయన హర్ష వ్యక్తం చేశారు.మండల అధికారులను గ్రామపంచాయతీ సెక్రటరీ రాజును,పారిశుద్ధ్య కార్మికులను ఆయన అభినందించారు.

**అవార్డు లభించడం ఆనందంగా ఉంది**

**-పంచాయతీ కార్యదర్శి రాజ**

తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందని గ్రామ సెక్రెటరీ రాజు విలేకరులతో మాట్లాడారు.యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి,ఎంపీఓ శ్రీలత,ఎన్ఆర్ఈజిఎస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలోని యాచారం మండలం,ఆదర్శంగా నిలిచిందని ఆనంద వ్యక్తం చేశారు.మాల్ గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్,చెత్త వ్యర్థాలను లేకుండా




చేసి,అవసరంలేని వస్తువులను ఆరుబయట డంపింగ్ చేయడం,నర్సరీలు,వందలాది మొక్కలు పెరుగుదలకు ఉత్పత్తి,తోటల పెంపకం,వ్యవసాయ రైతులకు బావి బోర్డు దగ్గర చెట్లు నాటడం జరిగిందని వివరించారు.

# సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు

**- యేసు పునరుత్తానుడాయెను మరణించి తిరిగి లేచెను.**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 20 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బుద్వేల్ లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. బుద్వేల్ మెథడిస్ట్ చర్చ్ లో సంగీత వాయిద్యాలతో పాటలు పడుతూ ఆరాధన తో పాటు దైవ సేవకులు ముఖ్య ప్రసంగికులు బైబిల్ వాక్యం ప్రసంగించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మన కొరకు రక్తాన్ని చిందించి ప్రాణ త్యాగం చేసి ఏసుప్రభు తిరిగి లేచిండు. ఏసుప్రభు సర్వలోక మనవాలి పాపాల కోసం సిలువలో రక్తాన్ని చిందించి పాపులను ప్రేమించి కరుణించాడని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్,



కోరని దయానంద్, పలుగుచెరువు మహేష్, వివిధ గ్రామాల ప్రజలు, మెథడిస్ట్ చర్చ్ సెక్రటరీ బ్రదర్ ప్రకాష్,రగండంపల్లి శ్రవణ్ కుమార్ తన బృదం పాల్గొన్నారు.

## నిరసన ధ్వనులు

సహజంగానే సుప్రీంకోర్టుపై ధన్కర్ యుద్ధంపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రముఖ న్యాయవాది రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ సుప్రీం కోర్టు బాధ్యతలపై ఇది దాడి చేయడమేనన్నారు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు లోక్‌సభ మాజీ కార్యదర్శి పి.డి.టి. ఆచారి న్యాయస్థానం చెప్పిన దాంట్లో అసలు పొరపాటు ఏమీ లేదని స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి ఉన్నత పదవికి సంబంధించిన రాజ్యాంగ మర్యాదలను అతిక్రమించారనీ, గతంలోను ఇలా జరిగిందని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' సంపాదకీయం గుర్తు చేసింది. అత్యున్నత న్యాయస్థానాన్ని సూపర్ పార్లమెంట్‌గా మారిపోయిందని ఎగతాళి చేయడం సరైనదేనా? న్యాయమూర్తులకు అసలు జవాబుదారీతనం లేకుండా పోయిందని, ఎందుకంటే దేశంలో చట్టాలు వారికి వర్తించవని ఆయన అన్న మాటలు మరింత అద్వాన్నమైనవని అభిశంసించింది. అన్నిటిని మించి ప్రజాస్వామిక శక్తులపై 24/7 అణు క్షిపణుల్లా సుప్రీంకోర్టు అధికారాలు ఉంటున్నాయని చెప్పడం ఏమిటని టైమ్స్ ప్రశ్నించింది.

# సుప్రీం కోర్టుపై అన్యాయ యుద్ధం

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన పది బిల్లులను తొక్కిపట్టిన నేపథ్యంలో రాజ్యాంగ సమాఖ్యను సంరక్షించేలా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆ తర్వాత కొత్త వక్ఫ్ చట్టం మైనార్టీల హక్కులకు భంగం కలిగించకుండా అత్యున్నత న్యాయస్థానం తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసి విచారణ కొనసాగిస్తున్నది. కేంద్రం అభ్యర్థన మేరకు దానిపై స్టే ఇవ్వకుండా ఆగింది. భారత రాజ్యాంగ మూలసూత్రాలుగా పేర్కొనబడే ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్యతత్వం, సామాజిక న్యాయం దిశలో సుప్రీంకోర్టు ఈ విధంగా కొన్ని కీలకమైన అడుగులు వేస్తున్నదని సంతోషిస్తున్న సమయంలోనే సాక్షాత్తు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ సుప్రీంకోర్టుపైన అనూహ్యమైన రీతిలో దాడి చేయటం దిగ్భ్రాంతి కలిగించవచ్చు. కానీ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని బలపరచడంలోనూ ఆరెస్సెస్‌కు విధేయత చాటుకోవడంలోనూ ధన్కర్ అత్యుత్సాహం చూస్తున్న వాళ్లకు ఇదేమీ ఆశ్చర్యం కలిగించదు. న్యాయ వ్యవస్థపై ఆయన దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు కూడా. సమయం, సందర్భం లేకుండా నిరంతరం బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయడం ఆయనకు పరిపాటిగా మారింది. రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని నిర్వచించడంలో సుప్రీంకోర్టుకు గల హక్కును గతంలోనే ఆయన సభ సాక్షిగా సవాలు చేశారు. రాజ్యాంగం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హక్కును ప్రభుత్వంతో అంటే కార్యనిర్వాహక వర్గంతో ఘర్షణగా ఆయన చిత్రిస్తుంటారు. ప్రగతిశీల కోణంలో వ్యవస్థల పాత్రను చర్చించడం వేరు. ఆ విధంగా చూసినప్పుడు మనం న్యాయ వ్యవస్థలో సంస్కరణలు రావాలని చెప్పొచ్చు. కానీ పాలకపక్ష నిరంకుశ పోకడలను సమర్థించడం కోసం న్యాయ వ్యవస్థపై దాడి చేయడం, కేంద్రానికి లోబడి వ్యవహరించాలని చెప్పడం అందుకు విరుద్ధం. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు తగలబడ్డాయన్న కథనాల నేపథ్యంలో ఈ రెండు అంశాలను కలగలిపి రెండు రకాలుగా మాట్లాడ్డం మనం చూశాం (ఏప్రిల్ 3 ప్రజాశక్తిలో ఈ రచయిత వ్యాసం). అప్పుడు కూడా చెలరేగిపోయిన ధన్కర్ పైత్యం ఇప్పుడీ సందర్భంలో మరీ పరాకాష్టకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వ శాసనసభలు ఆమోదించిన తీర్మానాలపై అంగీకార ముద్ర వేయటానికి గవర్నర్లు అనిశ్చితమైన అంతులేని ఎడతెగని జాప్యం చేయడం రాజ్యాంగం 200 అధికరణం ప్రకారం చెల్లుబాటు కాదని మాత్రమే సుప్రీంకోర్టు చెప్పింది. కాలవ్యవధి అంటూ పేర్కొనడం తప్పనిసరిగా పాటించాల్సిన న్యాయ సూత్రం. ఈ వ్యవహారం రాష్ట్రపతితో కూడా ముడివడి ఉన్నందున ఆయన కూడా ఒక కాలవ్యవధి పాటించాలని మాత్రమే సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. అంతేకానీ ఆమోదం తిరస్కారంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. రాజ్యాంగపరమైన సందేహాలపై సంప్రదింపులకు తమ సేవలు అందుబాటులో ఉంటాయని కూడా చెప్పింది. ఇది రాష్ట్రపతికి గౌరవం తప్ప తక్కువ చేయటం కాదు. ఉపరాష్ట్రపతి స్థాయిలోని వ్యక్తి దీన్ని రాష్ట్రపతికి ఆదేశించడం అని చెప్పడం నిజంగా అర్ధరహితం. తెలంగాణ ఎమ్మెల్యేల కండువా మార్పు కేసుపై విచారణ సందర్భంలోనే సుప్రీంకోర్టు తమకు ఏ పదవిలో వారికైనా సూచనలు

# ప్రజావాణి కార్యక్రమం రద్దు



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల, ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కార్యాలయాల భవన సముదాయంలో (కలెక్టరేట్ ) సోమవారం నాడు (21.04.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 21 సోమవారం నాడు హై కోర్టు కేసు విషయంలో వ్యక్తిగతముగా హాజరవుచున్న కారణంగా అందుబాటులో లేకపోవుచున్నందున ప్రజావాణి కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం...

**- జీఐజెడ్, టామ్ కామ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రోగ్రాం**
**- ఎంపిక వారికి నెలనెలా లక్షల్లో వేతనాలు**
**- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్**

సిరిసిల్ల, ఏప్రిల్ 20,(తెలంగాణ పత్రిక)అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ అందిస్తూ.. కొలువులు అందించే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ (బీఏ), జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ (జీఐజెడ్) సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అర్హతలు.. ఎంపిక విధానంతెలంగాణలోని గుర్తింపు పొందిన కాలేజీల నుంచి జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ చేసి, వయసు: 21-38 ఏళ్ల మధ్య ఉండాలి.ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో జీఎన్ ఎం అభ్యర్థులకు కనీసం 3 ఏళ్ల ప్రొఫెషనల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ ఉండాలి.. వృద్ధుల సంరక్షణ/పాలియేటివ్ కేర్ (ఉదా. హోమ్ కేర్/నర్సింగ్ హోమ్)లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పనిచేయడం/ ఇన్-పేషెంట్ అనుభవంగా ప్రాధాన్యత ఇస్తారు.. ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్/ జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్/ కార్డియాలజీ/ వార్డు/ జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు/ నియోనాటాలజీ/ న్యూరాలజీ/ ఆర్థోపెడిక్స్/ ఓటీ/ సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలి.లి గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు.ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో బీ1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుంది. జర్మన్ యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ అసిస్టెంట్లుగా పని చేస్తారు. ఎంపిక అయిన వారికి నెలకు రూ. రెండు లక్షల జీతం గుర్తింపు వరకు పనులకు ముందు 2300 యూరోలు (నెలకు రూ. 2.2 లక్షలు) జీతం అలాగే గుర్తింపు తర్వాత పన్నులకు ముందు 2800 యూరోలు (2.6 లక్షలు / నెల) జీతంఅందించబడుతుంది (ఓవర్ టైమ్ అలవెన్స్ లను మినహాయించి).మరిన్ని వివరాలకు .. ఆసక్తిగల అభ్యర్థులు 94400 51581/94400 48500/94400 52081 సంప్రదించాలి. తమ రెజ్యూమ్ ను ఈ నెల 25వ తేదీలోగా%స్రవతీmanytriplewin2025@gmail.com” ఈమెయిల్ చేయాలి. అదనపు సమాచారం కొరకు, దయచేసిwww.tomcom.telangana.gov.in సందర్శించాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్ తెలిపారు.



TELANGANA OVERSEAS MANPOWER COMPANY LIMITED
Department of Labour, Employment, Training and Factories, Government of Telangana,ITI Mallepally Campus, Vijaynagar Colony, Hyd - 500057

PRESS NOTE

19th April 2025.

ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ (బీఏ), జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ (జీఐజెడ్) సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఎంపిక కొరకు ప్రమాణాలు:

తెలంగాణలోని గుర్తింపు పొందిన కాలేజీల నుంచి జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్

వయసు: 21-38 ఏళ్లు

- ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో జీఎన్ ఎం అభ్యర్థులకు కనీసం 3 ఏళ్ల ప్రొఫెషనల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ ఉండాలి.
- వృద్ధుల సంరక్షణ/పాలియేటివ్ కేర్ (ఉదా. హోమ్ కేర్/నర్సింగ్ హోమ్)లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పనిచేయడం/ ఇన్-పేషెంట్ అనుభవంగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్/ జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్/ కార్డియాలజీ/ వార్డు/ జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు/ నియోనాటాలజీ/ న్యూరాలజీ/ ఆర్థోపెడిక్స్/ ఓటీ/ సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలి.
- గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు.

ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో బీ1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుంది. జర్మన్ యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ అసిస్టెంట్లుగా పని చేస్తారు. గుర్తింపు వరకు పన్నులకు ముందు 2300 యూరోలు (నెలకు రూ. 2.2 లక్షలు) జీతం మరియు గుర్తింపు తర్వాత పన్నులకు ముందు 2800 యూరోలు (2.6 లక్షలు / నెల) జీతంఅందించబడుతుంది (ఓవర్ టైమ్ అలవెన్స్ లను మినహాయించి).

మరిన్ని వివరాలకు ఆసక్తిగల అభ్యర్థులు 9440051581/9440048500/9440052081 సంప్రదించాలని లేదా తమ రెజ్యూమెను 25 ఏప్రిల్ 2025లోగా germanytriplewin2025@gmail.com కు ఈమెయిల్ చేయాలని సూచించారు.

అదనపు సమాచారం కొరకు, దయచేసి www.tomcom.telangana.gov.in సందర్శించండి.

DIST EMPLOYMENT OFFICER, RAJANNA SIRCILLA AND SIDDIPET (I/C)

# నాచుపల్లి గ్రామంలో కుల సంఘాల అధ్యక్షులు ఇస్రో కి ఎంపికైన అశ్వినినీ సన్మానించారు

**- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యంగ్ సైంటిస్ట్**

కొడిమ్యాల ఏప్రిల్ 20తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుండి ఇస్రోకి ఎంపికైన నాచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని 9 వ తరగతి కోలకాని అశ్వినిని నాచుపెల్లి గ్రామ కుల సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ. ఇస్రో యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో జాతీయస్థాయిలో 2019 నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ మన జిల్లా నుండి ఇంతవరకు ఎవరు ఎంపిక కాకుండా.ఈ సంవత్సరం మన జిల్లాలో కొడిమ్యాల మోడల్ స్కూల్ చదువుతున్న నాచుపల్లి గ్రామానికి చెందిన కోలకాని అశ్విని ఎంపిక కావడం.నాచుపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. వారు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువిక-2025,యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని కొలకాని అశ్విని నాచుపల్లి గ్రామం నుండిఎంపికైనందుకు మన జిల్లాకు మన మండలానికి మన గ్రామానికి ఎంతో గర్వకారణం అని దేశవ్యాప్తంగా ఇస్రోకు చెందిన ఎనిమిది పరిశోధన కేంద్రాలలో మే నెలలో పన్నెండు రోజుల పాటు అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారు.అశ్విని హైదరాబాద్ లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో జరిగే శిక్షణకు ఎంపికైంది.వివిధ రకాల అంశాలు,ఆన్లైన్ పోటీ మరియు చదువులో చూపిన ప్రతిభ ఆధారంగా అశ్విని ఈ కార్యక్రమానికి ఎంపికైంది.అశ్విని ఇస్రో



యువిక కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల నాచుపల్లి గ్రామ అన్ని కుల సంఘాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థిని భవిష్యత్ లో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ జిట్టవేణి నరసయ్య అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ బట్టు కిషోర్ మేదర సంఘం ప్రెసిడెంట్ కనికరపు సత్తయ్య గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ కొండూరు కిషోర్ ముదిరాజ్ సంఘం మాజీ ప్రెసిడెంట్ బోయిని నరసయ్య గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ కొండూరు కిషోర్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పొన్నగంటి నందు మరియు గ్రామ ప్రజల సమీక్షంలో ఇస్రో కి ఎంపికైన కోలకాని అశ్విని ని సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల అధ్యక్షులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యల ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు





వేములవాడ, ఏప్రిల్, 20, తెలంగాణ పత్రిక. వేములవాడ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు పెళ్లి రోజు పురస్కరించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వస్థితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఏఈఓ బ్రాహ్మన్నగారి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# నిత్యం ప్రమాదాలతో జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జి

**- జమ్మికుంట బ్రిడ్జి పై రోజుకో ప్రమాదం.**
**- ప్రమాదం మంచుల్లో ప్రయాణికులు.**

హుజురాబాద్ ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక)ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట నుండి వావిలాల వైపు వెళ్ళు ప్రయాణికుల వాహనదారులకు గతంలో రైల్వే గేటు దాటాలంటే నరకం చూసేవారు దానిని దృష్టిలో పెట్టుకొని ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణం చేశారు. ఈ క్రమంలో ప్రయాణికులు వాహనదారులు అవగాహన లేకుండా కార్లు బైకులు ట్రాక్టర్లు లారీలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నారు.ఇందుకుగాను నిత్యం ఏదో ఒక యాక్సిడెంట్ రూపంలో సంఘటనలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారు, ప్రతిరోజు ఒక్క యాక్సిడెంట్ అయిన జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జిపై అవుతోంది బయటకు వెళ్లాలంటే మృత్యువు ఏ రూపంలో వస్తుందో అని ప్రయాణికులు భయపడుతున్నారు. కారణం వాహనదారులకు అనుభవం అవగాహన లేకపోవడమే. ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో వావిలాల వైపు నుండి జమ్మికుంటకు వస్తున్న కారు రాంగ్ రూట్లో వచ్చి కొత్తపల్లి వైపు వెళ్తున్న ఆటోను




ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ కు భుజానికి తీవ్ర గాయం అయింది.. ఇందుకు కారణం కారు రాంగ్ రూట్లో రావడమే ఇటువంటి యాక్సిడెంట్లను దృష్టిలో పెట్టుకొని అధికారులు పోలీసులు వాహనదారులపై ఒక కన్నేసి రాంగ్ రూట్లో వెళ్లే వారికి చలాన్లు విధిస్తూ అధిక స్పీడుతో ప్రయాణికులను భయాందోళనలకు గురి చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను సైతం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఒక పోలీసును ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు...

# వైభవంగా గొర్రెపల్లిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర

మల్లాపూర్ ఏప్రిల్ 20 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం గొర్రెపెల్లి గ్రామం లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి జాతర కన్నుల పండుగగా జరిగింది స్వామివారి కల్యాణం మరియు పూర్ణాహుతి హోమం అన్నదాన కార్యక్రమంను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మరియు మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు.వారితో పాటు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కల్లెడ గంగాధర్,గోపిడి నరేష్,గాజుల



రంజిత్, కోరే రాజ్ కుమార్,గ్రామ వీడీసీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమం....

**- ప్రభుత్వ పాఠశాలలో చదవండి ఉన్నత శిఖరాలను చేరండి**
**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్య**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక ఏప్రిల్,20)బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం రోజు అనంతపల్లి గ్రామము లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లే విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిబిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేకతల గురించి వివరించి కరపత్రం అందించారు. తమ పాఠశాలలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య. అటల్ తింకేరింగ్ ల్యాబ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ల్యాబ్ ద్వారా ప్రయోగాలూ చేయించడం , మధ్యాహ్నం భోజనం, ఉచితంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుంది అని ప్రధానోపాఫ్యాయులు వివరించారు. అనంతపల్లి గ్రామ ప్రజలు ఈ విలువైన అవకాశాలను ఉపయోగించుకోని మీ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి తమ యొక్క డబ్బులు కోల్పోవద్దని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన, నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయ బృందం ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,జి గురుదేవ్, ఉపాధ్యాయులు , వి రాజశేఖర్, అంగన్వాడీ టీచర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు

కొడిమ్యాల ఏప్రిల్ 20. తెలంగాణ పత్రిక. ..కొడిమ్యాల మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్లో హిందువులపై.చిన్నపిల్లల పై, మహిళలపై హింస జరుగుతున్నా మమతా బెనర్జీ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది.పశ్చిమ బెంగాల్లో హిందుప్రజలపై జరుగుతున్న దాడులకు నిరసనగా తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మండలోజు కిరణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బంగ్లాదేశ్ నుంచి వచ్చిన రోహింగ్యాలకు స్థానం ఇచ్చి ఆధార్ కార్డు,రేషన్ కార్డు వారికి కల్పించి మమత బెనర్జీ ప్రభుత్వము హింసను ప్రోత్సహిస్తోంది. హిందూ బంధువుల మీద హిందూ కుటుంబాల మీద దాడులు చేశి వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్న ఉగ్రముఖలను కట్టడి చేసి హిందూ కుటుంబాలకు రక్షణ కల్పించాలని మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించవలసిందిగా కోరుతున్నాము.హిందువులపై దాడులు జరుగుతున్నాయి.అక్కడి నుండి హిందువులు ఇతర గ్రామాలకు ఇతర రాష్ట్రాలకు పారిపోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఉగ్ర దాడులు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మండలోజు కిరణ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు ఎర్రోజు శ్రీధర్. కార్యదర్శి అంకం జనార్ధన్. కంచర్ల గంగాచారి.చెన్న దేవేందర్. భోగ రాకేష్. కంచర్ల రామస్వామి. రాపర్తి జనార్. కొండ లక్ష్మణ్.బైరి కార్తీక్ చెన్న దేవయ్య.చెన్న సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# శాలివాహన సంఘం ఆధ్వర్యంలో వారాల నర్సింగం కు ఘన సన్మానం

**- సమాజ సేవకుడు వారాల నర్సింగం కొండగట్టు ఉత్సవకమిటీ మెంబెర్ గా ఎన్నిక**





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 20 రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి, కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ గా ఎన్నిక అయిన సందర్భంలో కరీంనగర్ విద్యనగర్ 17 వ డివిజన్ పరిధిలోగల శాలివాహన కుమ్మరి సంఘం వారి ఆధ్వర్యంలో ఈరోజు వారాల నర్సింగం,కి శాలువ కప్పి సన్మానం చేశారు మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు,అలాగే ఆపదలో ఉన్నాము అనగానే నేనున్నానని మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రతిఫలంగా దైవ సేవలో ఇలా ఉత్సవ కమిటీ మెంబర్ గా అవ్వడం మాకు చాలా సంతోషంగా ఉంది ఇలా ముందు ముందు కూడా మంచి ఉన్నత పదవిలో ఉండాలని మా అందరి తరపున మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, పిఏ విష్ణువర్ధన్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని ఆదివారం రోజు దర్శనం చేసుకున్న ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క . పిఏ.విష్ణు వర్ధన్. స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.వారు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం చాలా అనందంగా వుంది అన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం వారిని స్వామి వారి జ్ఞాపిక షాల్వా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, నీరటి ప్రదీప్ కుమార్, మందాల వంశీ, కమిటీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ఆడేపు రాజు, నాగుల సాంబయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మశం రాజు, పాల్గొన్నారు.



# హాకీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

హుజురాబాద్,ఏప్రిల్20 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హై స్కూల్ క్రీడామైదానంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన హాకీ క్లబ్ అధ్యక్షడుతోటరాజేంద్రప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమామహేశ్వర్ ని, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి సజ్జు ని క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్లో హాకీ క్రీడకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. హుజురాబాద్ లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు మేము కృషి చేస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూసార శంకర్,



వేముల రవికుమార్,ఆరెల్లి రమేష్, ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే రాజేష్, ఎస్ విక్రమ్, ఏం విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తోపాటు హాకీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఅఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు, రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందేందుకు, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు,అహింసాయుతంగా దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన గాంధీజీ ఆశయాల సాధన కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నిర్వహిస్తున్నామని అన్నారు.స్థానిక సంస్థల పాలక మండలి లేకపోవడం తో స్థానిక సమస్యలు, కలెక్టర్ చొరవ తీసుకొని మున్సిపాలిటీ లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వీధి దీపాల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలివీధి దీపాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.రేషన్ కార్డు ఒక హక్కు గా ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డు జారీ చేస్తుంది.రేషన్ కార్డు ల జారీలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలి..సన్న బియ్యం పంపిణీ తో నిరుపేద వర్గాలు సంతోషంగా ఉన్నారు.2008-09 లో జగిత్యాల నియోజక వర్గంలో ఇళ్లు లేని నిరుపేద వర్గాలకు స్థల సేకరణ చేపట్టి, 4000 మందిని ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినం.టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేస్తే కాంగ్రెస్కు పేరు వస్తుందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చింది.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూమ్ అందజేయాలి ఇళ్ల నిర్మాణాలు తొలగించిన 1600 మంది లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం 50 కోట్లు అవసరమని, నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించిన.. ఈమేరకు కలెక్టర్ నివేదిక సైతం అందజేశారు.దశాబ్దాల కాలం లో బీ ఆర్ ఎస్ మౌలిక సదుపాయాలు కల్పించలేదు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తుండడం పై హర్షం వ్యక్తం చేస్తున్న.బీ ఆర్ ఎస్ నాయకులు కేవలం రాజకీయ ప్రయోజనాలకి ప్రాధాన్యం ఇచ్చారు అని విమర్శించారు.రాబోయే



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి.జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అర్బ న్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులతో చేపట్టే పనుల్లో స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లభించడం లేదు.కేవలం 60 పనులు మాత్రమే పూర్తి అయ్యాయి మరో 40 శాతం పనులు చేయాల్సి ఉంది.ప్యాకేజ్ తో గుత్తాధిపత్యం ఉన్న కాంట్రాక్టర్లు మాత్రమే పనులు దక్కించుకొని, సబ్ కాంట్రాక్ట్ ఇస్తుండటంతో స్థానికులకు అవకాశాలు దక్కడం లేదు.స్థానిక కాంట్రాక్టర్లకు పనుల్లో అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాను.స్థానికులకు అవకాశం ఇవ్వడం తో పనులు త్వరితగతిన పూర్తి చేసే అవకాశం ఉంటుంది.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు వస్తె పరిష్కరించేందుకు కృషి చేస్తా. జగిత్యాల ప్రజల కు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. జగిత్యాల గాంధీ నగర్ లో ఈ నెల 22 న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించనున్నామని, కార్యకర్తలు,నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి కోరారు.

# రాజన్న గుడిలో భక్తుల సందడి...

వేములవాడ, ఏప్రిల్,20, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. భక్తులకు ధర్మ దర్శనములు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు



ప్రత్యేక ఏర్పాటు చేశారు.స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**- జమ్మికుంట శ్రీ సరస్వతీ శిశు మందిర్ 10 వ తరగతీ విద్యార్థులు.**
**- పాఠశాల అభివృద్ధికి పాటుపడదాం**
**- మా ఆచార్యుల సేవలు మరువలేనివి**

హుజురాబాద్ ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1999 - 2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాల అనంతరం మా పాఠశాలలో కలవడం మా పూర్వాచార్యులైనటువంటి క్రీ: శే: కనబోయిన కొమురయ్య, జూపాక రవీంద్ర చారి, పలకల రమేష్ రెడ్డి వారు మధ్యలో లేకపోవడం మాకు ఎంతో బాధగా ఉందని మా జీవిత ఆశయాలను అనుగుణంగా మాకు విద్యను బోధించి మమ్మల్ని ఒక స్థాయిలో ఉంచినటువంటి ఆచార్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ....ఇప్పటికి కూడా మా పాఠశాలను మరువ లేకుండా పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని విద్యార్థిని విద్యార్థులు పేర్కొన్నారు అనంతరం మాకు పాఠశాలలో చదువు చెప్పిన ఆచార్లను సన్మానం చేయడం జరిగింది.ఈ సమావేశంలో 40 మంది



విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, పూర్వ ఆచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవికుమార్, అకినపల్లి వీరప్రసాద్ , శ్రీనివాస్, దూడం సాంబయ్య, చందుపట్ల నాగయ్య, వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

రాయికల్ ఏప్రిల్ 20(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మహిళలు బెల్లపు అన్నం ను నైవేద్యంగా వండుకొని, బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య, పురవీధుల గుండా వెళ్లి ఎల్లమ్మ తల్లికి మా పిల్లలు మా కుటుంబాలు బాగుండాలని మొక్కుకొని కొబ్బరికాయలు కొట్టి, ఒడి బియ్యం పోసి, కుడుకలు, కనుములు సమర్పించారు.అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. పుట్ట ఎల్లమ్మ విగ్రహ దాత ఉత్కం సాయ గౌడ్ రాధా దంపతులకు గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు కోటగిరి రాజేశం గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా



రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శాసనసభ్యులు

**- చింతకుంట విజ్జన.**
**- గుంట భూమి కూడా ఎండకుంట సాగునీరు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం.**

ఎలిగేడు, ఏప్రిల్20, (తెలంగాణ పత్రిక) - ఎలిగేడు మండలంలోని ఐకెపి, సొసైటీ సింగిల్ విండో సొసైటీ సంబంధించిన ముప్పిరితోట, రాములపల్లి, రాకల్ దేవ్ పల్లి, దూళికట్ట, ఎలిగేడు, గ్రామాలలో వడ్ల కొనుగోలు సెంటర్ ను పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సొసైటీ అధికారులతో ఆదివారం రోజున ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అకాల వర్షం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త పాటించాలని కోరారు. ధాన్యం తూకంలో అధికారులు కటింగ్ లేకుండా చూడాలి అని సూచించారు. ఏకకాలంలో రుణమాఫీ, సన్న వడ్లకు రూ .500 /- రూపాయలు బోనస్, రైతు కూలీలకు రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది అని తెలిపారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని, అంతేకాకుండా గత సంవత్సరం కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరంకు 50 వేల రూపాయలు



లాభం వస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి సన్నబడ్లకు బోనస్ పెంచడంతో కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. వేసవి పంటకు గుంట ఎండ కుండ సాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట , ఎలిగేడు సొసైటీ చైర్మన్లు వేణుగోపాలరావు, విజయ్ భాస్కర్ రెడ్డి, సీఈవో రవీందర్ రెడ్డి, విక్రమ్ మండల రెవెన్యూ అధికారి జయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, సంతోష్ రావు, పరుశురాముల గౌడ్, వెంకటేశ్వరరావు, భూమేష్, పెద్దపెల్లి దేవరాజ్, నరహరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిస్తాం

**- ఎస్ఎఫ్ఒ కృష్ణ కాంత్**

ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ ఫైర్ స్టేషన్ లోటిఎఫ్డిఆర్ఇ సివిల్ డిఫెన్స్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఒ కృష్ణ కాంత్ మాట్లాడుతూ జిల్లాలో 2024లో 176 అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా నివారించారని ఈ ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అగ్ని ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

గంగాధర ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక): గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకు రావాలని అలాగే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తుతున్న సమయం లో రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచాలనీ తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, సింగిల్ విండో డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంచాల చందు, దీకొండ మధు, ముచ్చె శంకరయ్య, నాయకులు రామిడి రాజిరెడ్డి, తోట మల్లారెడ్డి, తోట సంధ్య, దాతు అంజి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పిహెచ్సి చల్లూరు లో రోగులకు ఇక్కట్లు..



**- సకల సౌకర్యాలు ఉన్న ఉపయోగం శూన్యం..**
**- పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని రోగుల ఆవేదన...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 20. వీణవంక మండలం చల్లూరు పీహెచ్సీ పరిధిలోని గ్రామాల రోగులకు అత్యవసర సేవలు అందించి, ఎందరో రోగుల ప్రాణాలను కాపాడి, మహిళా డాక్టర్ల ప్రత్యేక శ్రద్ధతో నార్మల్ డెలివరీ ల తో ఉత్తమ పి హెచ్ సి గా పేరుగాంచిన చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఈనాడు ఆరోగ్య సేవలు అందించే ప్రయత్నంలో తగిన సిబ్బంది లేకపోవడంతో.. నా నా తంటాలు పడుతున్నారు. ప్రస్తుత సిబ్బందిలో ఎవరన్నా సెలవు పెడితే.. వైద్య సిబ్బంది,రోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ప్రస్తుత మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై కొనసాగుతుండగా, స్టాఫ్ నర్స్ –2, ఏఎన్ఎమ్స్ – 4, ఆఫీస్ అటెండర్– 1, ఫార్మసిస్ట్ –1 ఉద్యోగ పోస్టులు ఖాళీ ఉండడంతో , సిబ్బంది కొరత ఉండడంతో,ప్రతిరోజు వైద్య సేవలు అందించడంలో చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సత్వర వైద్య సేవలు అందించలేకపోతున్నారని, రోగులు వాపోతున్నారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు వెంటనే చొరవ తీసుకుని, ఉత్తమ పి హెచ్ సి ని, ఉత్తమంగా తీర్చిదిద్దాలని, మరో అవార్డు అందుకునే దిశగా , రోగులకు సేవలందించే విధంగా, వైద్య సిబ్బందిని నియమించి రోగులను కాపాడాలని పిహెచ్సి పరిధి గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## మృతుని కుటుంబానికి ఎస్బిఐ ఇన్సూరెన్స్ చెక్ అందజేత...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 20. వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోస్కుల కుమార్ , ఇటీవల కాలంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించగా, అతనిపై ఎస్బిఐ బ్యాంకులో ఇన్సూరెన్స్ ఉండగా, ఆదివారం మృతుని భార్య గోస్కుల స్వప్నకు 20 లక్షల చెక్కును ఎస్బిఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వాసు ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్, అవినాష్, హేమంత్, బిడియం శ్రీనివాస్, వేణు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్,ఆయాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అంగన్వాడీల సమావేశం



వేములవాడ, ఏప్రిల్, 20, తెలంగాణ పత్రిక. వేములవాడలో పట్టణంలో గుమ్మిపుల్లయ్య భవనంలో ఈ రోజున,అంగన్వాడీ టీచర్స్–ఆయాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీల సమావేశం ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ 50 సంవత్సరాలుగా సేవలందిస్తోందని,గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు,పోషకాహారం, విద్యను అందిస్తున్నారని,కానీ వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 22 రోజులు సమ్మె చేస్తే,చర్చలకు పిలిచి వేతనాలు పెంచుతామన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపిస్టోలో చెప్పిన విదంగా 18 వేల రూపాయలు వేతనం 0అమలుచేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు 2 లక్షలు,ఆయాకు ఒక లక్ష ఇవ్వాలని,కానీ ఇప్పటి వరకు రిటైర్ ఐన వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందించలేదని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని,అద్దె భవనాలు కాకుండా ,ప్రభుత్వం భవనాలు నిర్మించాలని,వేసవి సెలవులు ఇవ్వాలని,సమ్మె కాలం డబ్బులు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి చొప్పరి.అంజలి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,కొమిరె.మంజుల,అనసూర్య,అల్లే.కవిత,సుంకపాక.పుష్ప, అయేషా,నస్రీన్,మండల ప్రధాన కార్యదర్శి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే....

**- ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా?**
**- వక్ఫ్ బిల్లు వ్యతిరేక పేరుతో బహిరంగ సభలతో రాజకీయాలా?**
**- వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి పెట్టిన మీటింగ్**
**- విష సర్పాల కంటే డేంజర్ మజ్లిస్ పార్టీ**
**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్‌శా**



% కరీంనగర్ /పెద్దపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20:అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే వాళ్లను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని కనీసం మంత్రులకైనా ఆదేశాలివ్వాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిన్న దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనని పునరుద్ఘాటించారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి నిన్నటి మీటింగ్ లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని అన్నారు.ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దారుస్సలాంలో మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్త, కర్మ, క్రియగా మారి ఆర్ధిక సాయం చేసి నిర్వహించిన సభ. వక్ఫ్ ఆస్తులను కాజేసి ముస్లింల పొట్టకొట్టిన బడా చోర్లంతా కలిసి మీటింగ్ కు హాజరై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. విష సర్పాలు ఎంతటి ప్రమాదకరమో ముస్లింలపట్ల ప్రేమ నటిస్తూ వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటూ ముస్లింలను మురికి కూపాల్లోకి నెట్టేసిన మజ్లిస్ నేతలు అంతకంటే డేంజర్.అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ. అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు నిరంతరం క్రుషి చేస్తున్న నాయకుడు. అణగారిన వర్గాల జీవితాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నడు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేందుకు పంచ్ తీర్థలను ఏర్పాటు చేసిన మహనీయుడు. అంబేద్కర్ కు అసలు సిసలైన వారసుడు మోదీ. ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న మహానేత. అంబేద్కర్ స్పూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ. అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదువక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్న నాయకులను నేను అడిగేదొక్కటే.. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. వక్ఫ్ ఆస్తుల్లో సగానికిపైగా కొల్లగొట్టింది వక్ఫ్ బోర్డు ముసుగులో పెత్తనం చెలాయిస్తున్న వాళ్లు కాదా? వక్ఫ్ ఆస్తులపై ఏటా 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంటే... ఆ సొమ్మునంతా దిగమింగుతోంది మీరు కాదా?ఒక్క తమిళనాడులోనే 2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకుంది మీరు కాదా? వక్ఫ్ పేరుతో ఇతర మతస్తుల, ఆలయాల, గురుద్వారాల భూములను కొల్లగొట్టింది ఈ దొంగలే కాదా? స్వాతంత్ర్య సమరయోధుల స్వారక చిహ్నాలను, మందిరాల, గురుద్వారా భూములను కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నది నిజం కాదాతమిళనాడులోని 15 వందల ఏళ్ల నాటి పురాతన చంద్రశేఖర ఆలయ భూములను కూడా వక్ఫ్ భూములను పేర్కొంటూ క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా? హర్యానాలోని గురుద్వారా భూమిని ఆక్రమించుకుంది వాస్తవం కాదా? కర్నాటక లింగాయత్ ల వ్యవసాయ భూమిని, కేరళలలోని క్రైస్తవ మత్స్యకారుల భూములను కూడా వక్ఫ్ భూములని క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా?తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే... అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకుంది నిజం కాదా? ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా?ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇచ్చారా? వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేశారా? ఏ ఒక్క పేద ముస్లిం జీవితాన్నైనా బాగు చేశారా? కనీసం పాతబస్తీలో మురికి కూపాల్లో బతుకుతున్న ముస్లింలకు గజం జాగా అయినా ఇచ్చారా?5లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత? ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత? అసలు ఆ సొమ్మంతా ఎటు పోతోంది? ఎవరి ఆధీనంలో ఎన్ని వక్ఫ్ ఆస్తులున్నాయో బహిరంగ చర్చకు సిద్ధమా?మేం వాస్తవాలు మాట్లాడుతుంటే వక్ఫ్ ఆస్తుల్లో హిందువుల జోక్యమా? అంటూ అడ్డగోలుగా మాట్లాడతరా? వక్ఫ్ బోర్డు పేరుతో ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? వక్ఫ్ ఆస్తులను కాజేసినా, వక్ఫ్ పేరుతో హిందువుల, క్రిస్టియన్ల, సిక్కుల భూములను, ప్రార్ధనా మందిరాల భూములను ఆక్రమించుకుంటే ఊరుకోవాలా?హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా? ఎన్ని భూములు ఆక్రమణకు గురయ్యాయి? ఎవరు ఆక్రమించారు? అందులో ఒవైసీ కుటుంబం ఎంత దోచుకుంది? వక్ఫ్ ఆస్తులపై ఏటా ఎంత ఆదాయం వస్తోంది? ఆ సొమ్మును వేటి కోసం ఖర్చు చేస్తున్నారు? పేదల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారనే వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయి రైతులంతా అల్లాడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడం ఎంత వరకు కరెక్ట్? గత ప్రభుత్వ హయాంలో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వలే. ఈ ప్రభుత్వం అదే పంథా కొనసాగిస్తోంది. ఇకనైనా వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం మంత్రులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నామని అన్నారు.

# మహిళా స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**- స్కూల్ డ్రెస్సుల తయారీని మహిళా సంఘాలకే అప్పగించాం.**

ఎలిగేడు, ఏప్రిల్20, (తెలంగాణ పత్రిక) – ఇందిరమ్మ మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి కుట్టు%ఉ% స్కూల్ డ్రెస్సుల టైలరింగ్ కేంద్రాన్ని ఆదివారం రోజున స్థానిక నాయకులతో మహిళలతో కలిసి ప్రారంభించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయడం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత 17 నెలలుగా జరిగిన అనేక కార్యక్రమంలో తీసుకోవడం జరిగిందని. మరి గత ప్రభుత్వంలో కుట్టు మిషన్ కొట్టే అటువంటి అవకాశాలు ఉన్న మహిళలకు కుట్టుకునేందుకు అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారని, గత ప్రభుత్వం బయట వ్యక్తులకు, బయటి కాంట్రాక్టర్లకు గుమ్మారంగ అవకాశాలు ఇస్తూ మన ఆడబిడ్డలకు ఆనాటి ప్రభుత్వం అన్యాయం చేశారని, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ఎలిగేడు మండలం కి సంబంధించి ఎలిగేడు, దూళికట్ట, ముప్పిరితోట గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి ద్వారా, మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్కూల్ డ్రెస్ కు సంబంధించినవన్నీ మన మహిళలకే ఇవ్వడం జరిగిందని దీనిని స్వయంగా హర్షించే విధంగా కొనియాడారు. ఇదే కాకుండా మహిళలకు మొబైల్ క్యాంటీన్ గాని, టిఫిన్ సెంటర్లు గానీ, సోలార్ ఎలక్ట్రిసిటీ తయారు చేయడం కొరకు మహిళలకు రాయితీలు ఇచ్చి, అలాగే ప్రతి గ్రామంలో స్కూలుకు సంబంధించిన రిపేర్లు గాని, టాయిలెట్లకు సంబంధించినవి గాని, పనులు చేయడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘానికి ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఆడపడుచులకు ఇచ్చిన చీరలు పొలం గట్టులపైన, పొలం నారుమళ్ళ వద్ద, కట్టడానికి ఆడపడుచులు ఉపయోగించారని, ఆనాటి ఆ ప్రభుత్వం ఎందుకు పనికిరాని ఆ చీరలు సూరత్, పూణే, మహారాష్ట్ర నగరాల నుండి కిలోల చొప్పున తీసుకువచ్చిన చీరలని, అవి వద్దని



డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకి చీరలు వెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరానికి రెండు చీరలు ఆడపడుచులకు ఇస్తారని ఇప్పటికే మీకు మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష... హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోండి..

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 20.తెలంగాణలోని ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 27వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించనున్నారని, ఎంట్రన్స్ కు సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 21వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయని తెలుపుతూ.. గన్ముకుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 27వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు ఎగ్జామ్ ఉంటుందని, ఇదే రోజు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10 తరగతుల్లో ప్రవేశాలకుఎంట్రెన్స్ పరీక్షనిర్వహించనున్నారని,మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 21వ తేదీన విడుదలవుతాయని, హెచ్ టి టి పి ఎస్.తెలంగాణమ్స్.



సిజిజి.గౌట్. ఇన్ . లింక్ పై క్లిక్ చేసి హాల్టికెట్లనుపొందవచ్చునని,ఆదర్శ పాఠశాలలే ఎగ్జామ్ సెంటర్లుగా ఉంటాయని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20:రైతులను నష్టపరిచేలా ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కరంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు పని చేయాలని, తరుగు పేరిట కోత విధిస్తే చర్యలు తప్పవు అన్నారు. వ్యాపారులు, దళారుల వద్ద ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా



ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ వందన, పార్టీ తాళ్లపల్లి సంపత్ గౌడ్, నల్ల శ్రీనివాస్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, ఎం రాజయ్య, పిట్టల శ్రీనివాస్,దేవేంద్ర, కొంద్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి ఎస్ ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలు...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 20 వీణవంక మండల కేంద్రంలోని సి ఎస్ ఐ చర్చిలో పాస్టర్ యేసు రత్నం ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ పండుగను ఉద్దేశించి క్రైస్తవ మత బోధకులు యేసు రత్నం మాట్లాడుతూ..క్రైస్తవుల విశ్వాసాల ప్రకారం ఈస్టర్ రోజున యేసుక్రీస్తు పునర్జన్మ పొందాడు, యేసు క్రీస్తు మరణంపై సాధించిన విజయానికి సంబంధించినదని, ఈ పండుగ దేవుని కుమారుని పునరుత్థానాన్ని జరుపుకుంటుందని, ఈ రోజు క్రైస్తవ మతం యొక్క పునర్జన్మగాపరిగణించబడుతుందని, ఫాస్టర్ యేసు రత్నం తెలియజేశారు. చర్చిలో సంఘ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ, ఏసు వాక్యాలను ఆలపించారు.ఈ వేడుకలలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, ప్రకాష్, ప్రమోద్ రావు, బాబురావు, ప్రకాష్, పూర్ణచందర్, సువార్త, భాగ్యవతి, భాను ప్రసన్న, మహేశ్వరి, రమ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ పట్టణంలో ఫైర్ స్టేషన్లో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం






వేములవాడ, ఏప్రిల్, 20, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం వేములవాడ పట్టణంలోని ఫైర్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి అలాగే అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మాన్ బి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, ఫంక్షన్ హాల్స్, ఇండస్ట్రియల్ ఏరియాస్, తోపాటు పలు ప్రధాన కూడళ్లలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించి స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించమని తెలియజేశారు. అలాగే కేవలం అగ్ని ప్రమాద సమయాల్లోనే కాకుండా రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా సిద్ధంగా ఉండి ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అగ్నిమాపక దళ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు గాబరా పడి మనస్థైర్యం కోల్పోకుండా జాగ్రత్తతో వ్యవహరించాలని వెంటనే మీకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రం కు సమాచారం అందించాలని వారు సూచించారు. అనంతరం లీడింగ్ ఫైర్ మాన్ అగ్నిమాపక సిబ్బందిని వారి పనితీరును అభినందించారు. పలువురు కాలనీవాసులు అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం అని అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ సాయిలు, ఫైర్ మెన్స్ శంకర్ ,శేఖర్, ఉపేందర్ రావు ,ప్రేమ్చంద్, మహేష్, భాస్కర్, కే చంద్రశేఖర్, దుర్గరాజ్, హోంగార్డ్స్ జీవన్ రెడ్డి, షాదుల్లా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడే నేషనల్ సెమినార్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు నేషనల్ సెమినార్ జరుగుతుందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సెమినార్ కు తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు ఈ జాతీయ సదస్సు విద్యా మరియు పరిశోధనా రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాల గురించి ఒక రోజు సెమినార్ నిర్వహించబడుతుంది ఈ సెమినార్లో వివిధ రాష్ట్రాల నుండి డిగ్రీ తోపాటు యూనివర్సిటీ స్థాయి అధ్యాపకులు పేపర్ ప్రెజెంటేషన్, ప్యానల్ డిస్కషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ జరుగుతుందని తెలియజేశారు. కృత్రిమ మేధస్సులో శిక్షణ ఇవ్వడానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ నుండి ప్రొఫెసర్ల బృందం కళాశాలకు వస్తున్నారని అంతే కాకుండా హంట్ మెట్రిక్ నుంచి సిఈఓ అయూబ్ షేక్ హాజరవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ జె. శ్రావణ్ కుమార్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# దేవేందర్ యాదవ్‌ను సన్మానించిన ప్రవీణ్ కుమార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన కొక్కు దేవేందర్ యాదవ్ జాతీయ యాదవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందున ఆదివారం రోజున ఆయనను జాతీయ మానవ హక్కుల ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ వర్కింగ్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే వ్యక్తులకు సమాజంలో సమస్య పట్ల అవగాహన కలగడం ద్వారా ఇలాంటి స్థానం దక్కుతుందని పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్రంలో యాదవ హక్కుల కోసం పోరాడటంలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో కూడెల్లి భరత్ కుమార్,గౌరనేని ప్రసాద్ రావు, అల్లనూరి పరుశరాములు, జూకంటి వెంకటరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# యేసురక్తం మినిస్ట్రీస్ ఈస్టర్ మహోత్సవ శాంతి ర్యాలీ






## - జెండా ఊపి ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆడువాల జ్యోతి

జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక) :యేసుక్రీస్తు ప్రభువు పునరుర్థరాణ (ఈస్టర్) పండుగను పురస్కరించుకొని బ్లడ్ అఫ్ జీసస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, చర్చి పాస్టర్ బడుగు లాజరస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీని పట్టణంలోని గోవిందుపల్లిలో వున్న యేసురక్తం చర్చి వద్ద పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించగా బైపాస్ నుండి తహసీల్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ నుండి చర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ క్రైస్తవ ప్రజలందరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ యేసుక్రీస్తు దేవుడు ప్రపంచం శాంతి కోసం తన ప్రాణాలు అర్పించాడని, అ యేసు ప్రభువు అందరిని సుఖసంతోషాలతో ఉంచాలని కోరారు. పాస్టర్ బడుగు లాజరస్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు సర్వ మానవాళి రక్షణ కోసం కల్వరి సిలువలో ప్రాణం పెట్టి తిరిగి మూడోవ రోజున లేచిన సందర్భంగా యావత్ ప్రపంచంలోని క్రైస్తవులు జరుపుకొనే శాంతి పండుగ ఈస్టర్ పర్వదినమని ప్రపంచ శాంతి, రక్షణకై క్రీస్తు యేసు తన ప్రాణాన్ని అర్పించి తిరిగిలేచారని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో యేసురక్తం మినిస్ట్రీస్ పాస్టర్ డేవిడ్, సంఘ పెద్దలు, యువతి, యువకులు, దాదాపు 1000 మంది విశ్వాసులు పాల్గొన్నారు..

# జాట్ సినిమాలో నటించిన జలంధర్ ను సన్మానించిన ప్రసన్న హరికృష్ణ




కొడిమ్యాల ఏప్రిల్ 20.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి జలంధర్ జాట్ సినిమాలో రైతు పాత్రలో నటించిన యువకుడిని ప్రసన్న హరికృష్ణ శాలువాతో సన్మానించారు. వారు అనంతరం మాట్లాడుతూ జాట్ సినిమాలు రైతు పాత్రలో నటించి చాలా ప్రతిభ కనబరిచినారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, అసోసియేట్ డైరెక్టర్ బొజ్జ పవన్, మహేష్, నాయకులు సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేష్, కొత్తూరు స్వామి, అబ్దుల్ షకూర్, కాయిత రాజు, గరిగంటి మల్లేశం, పిట్టల శ్రీనివాస్, కాసారపు తిరుపతి, రమేష్, అరవింద్ తదితర నాయకులు ఉన్నారు.

# ఘనంగా ఆంధ్ర సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు







తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదివారం టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు కాడారి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు హాజరై కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి, చంద్రబాబు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలందించాలని దేవుణ్ణి ప్రార్థించమన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడం దత్తాద్రి, పయ్యావుల లక్ష్మణ్, గ్యాద సత్తయ్య, గుంటి అంజయ్య, పంజ బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ..



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 నిరుపేదల కుటుంబాల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) పేర్కొన్నారు. ఆదివారంఇందిరమ్మ కాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం నరేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన డి.సరోజన భర్త శంకరయ్య లకు రూ. 28 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారురాలికి అందజేయడం జరిగింది. అనంతరం ఇట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ) లకు లబ్ధిదారురాలు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, జంగంపల్లి భాగ్యలక్ష్మి, ఆడిగొప్పుల యమున, మందాటి శారద, సంపతి శ్యామల, పోతు అనిత, దీకొండా జ్యోతి, బైరీ మౌనిక తదితరులున్నారు.

# నిజామాబాద్ లో ఈరోజు నుండి రైతు మహోత్సవం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు తుమ్మల, ఉత్తమ్, జూపల్లి మూడు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణ వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్ల ప్రదర్శనకలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడిరాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రైతులు వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నారని, సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడంజరిగిందని వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖల శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నూతన వ్యవసాయ పద్ధతులపై మూడు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు రైతు మహోత్సవం వేదికగా నిలవనుందని అన్నారు.

# తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20 ఇల్లంతకుంట రైతులను నష్టపరిచేలా ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కరంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం మానకొండూరు మండలం పలు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు పని చేయాలని, తరుగు పేరిట కోత విధిస్తే చర్యలు తప్పవు అన్నారు. వ్యాపారులు, దళారుల వద్ద ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్న పేట జిల్లా పరిషత్ పాఠశాలలో 1997-98 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.

# బాపట్లలో హోటళ్లు, లాడ్జిలలో పోలీసుల తనిఖీలు

బాపట్ల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ తుషార్ డూడీ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిని కట్టడి చేయడానికి జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న 75 హోటళ్లు, లాడ్జిలు, దాబాల్లో శనివారం విస్తృతంగా సోదాలు చేశామని చెప్పారు. రాత్రి 9 గంటల నుంచి 10 గంటల వరకు ఆకస్మికంగా జరిపిన ఈ సోదాలలో లాడ్జిలు, హోటళ్ల రికార్డులను పోలీసులు పరిశీలించారు. బస చేసేవారి గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ఆ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తెలిపారు.నేరాలకు పాల్పడే వారు, బెట్టింగ్ లు నిర్వహించే వారు, గంజాయి సేవించే వారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20 ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉండడంతో ఈ నెల 21న జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేశామని అన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు

## నగరంలో టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు..




**- చివరికి తేలిందేమిటంటే..**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20నగరంలో శనివారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ దాడులు చర్చనీయాంశంగా మారాయి. టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో 6వ టౌన్ పరిధిలోని ఆటోనగర్‌లో డీజే సౌండ్‌తో ఇబ్బందిగా ఉందని పలువురు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో టాస్క్‌ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో అర్ధరాత్రి 2 గంటలకు ఇంటిపై దాడులు చేశారు.అయితే వివాహం సందర్భంగా ఇద్దరు హిజ్రాలు, ఓ మహిళ ఆ ఇంట్లో నృత్యం చేస్తున్నట్లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ అంజయ్య వివరించారు. అనంతరం వారిని ఆరవ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పామని తెలిపారు. ఆరవ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భర్త మృతిని తట్టుకోలేక అతడి సమాధి వద్దే భార్య బలవన్మరణం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20నిజామాబాద్ పట్టణంలో భర్త మరణాన్ని తట్టుకోలేక అతడి సమాధి వద్దే భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని నాగారం ప్రాంతానికి చెందిన బాబు(25) తొమ్మిది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి అతడి భార్య పద్మ మనోవేదనకు గురవుతూ ఉండేది. శనివారం రాత్రి నాగారంలోని శ్మశానంలో బాబు సమాధి వద్దే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. 5వటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సై ను సన్మానించిన కొత్తపల్లి నాయకులు...

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20.కోటగిరి పోలీస్ స్టేషన్ నందు నూతనంగా ఎస్.ఐ. పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఎస్సై. డి సునీల్ ను కొత్తపల్లి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రేణి సాయిలు కోటగిరి గణేష్ ఇట్టే విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నిజాంబాద్ కామారెడ్డి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దాపేదర్ శోభ రాజు ల కీర్తన రిత్వన్ ల వివాహానికి దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

**- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు భూమి పటం**

**- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ముఖ్యంగా ధరణి ద్వారా పరిష్కారానికి అవకాశం లేకుండాపోయిన అనేక సమస్యలకు భూభారతి కొత్త చట్టం పరిష్కారం కల్పిస్తుందని అన్నారు. ఈ మేరకు రైతులకు వెసులుబాటు కల్పిస్తూ, కీలక అంశాలను కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చారని సూచించారు. భూ భారతి చట్టంపై ఆదివారం ఆలూర్, డొంకేశ్వర్ మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కో అంశం వారీగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో జారీ కానున్నాయని అన్నారు. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాధాబైనామా ద్వారా కొనుగోలు చేసి, గడిచిన పుష్కర కాలంగా అనుభవంలో ఉంటూ, 2020 అక్టోబర్ 12 నుండి నవంబర్ 10వ తేదీ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను ఆర్డీఓ లు విచారణ చేసి, అర్హత కలిగిన వారి సాధాబైనామాలను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేనివి క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు, భూమి వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని వివరించారు. ధరణి లో సాధాబైనామా క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే ల్యాండ్ ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇదివరకు అప్పీల్ వ్యవస్థ ఉండేది కాదని, భూ వివాదాలపై సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన ప్రభుత్వం, అధికారుల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ కోర్టులను భూభారతి చట్టం ద్వారా పునరుద్ధరించిందని తెలిపారు. చిన్న, సన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భూమి మ్యూటేషన్ కోసం అర్జీలు అందించవచ్చని, భూభారతి పోర్టల్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. వారసత్వ ఒప్పంద పత్రం, వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు లోపు పరిష్కరించకపోతే దానంతటఅదే మ్యూటేషన్ జరిగిపోతుందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు తరహాలోనే భూమికి సంబంధించిన వివరాలతో రైతులకు భూదార్ సంఖ్యను కేటాయిస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పడుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారుఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్ లు, రైతులు పాల్గొన్నారు.

# అగ్ని మాపక వారోత్సవాలలో ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమీషనర్..







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-20అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి విచ్చేసినటువంటి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్.అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలోని అన్ని పరికరాలు క్లుప్తంగా పరిశీలించి మరియు స్కూలు విద్యార్థులకు ఎస్సే రైటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ పిల్లలకు బహుమతులు అందజేశారు మరియు రిటైర్ అయినటువంటి ఫైర్ ఆఫీసర్లు మరియు లీడింగ్ ఫైర్ మేలు ఫైర్ మాన్లకు వారికి శాలువాతో సత్కరించారు మరియు మన ముఖ్య అతిథి ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు ఎలా ఎక్కడ సంభవిస్తాయి మనము మన ఇంట్లో కానీ మనం కూర్చునే కారులో కానీ మనం ఇక్కడ కూర్చున్న గాని ఎక్కడ ఉన్న కానీ అగ్నిప్రమాదం సంభవించవచ్చు దానికంటే ముందు మనం ఫైల్ ప్రికాషన్స్ ఫైర్ సేఫ్టీ మెజర్స్ కంపల్సరీ బిగించుకోవలెను కంపల్సరీ పాటించవలెను ఫైర్ సేఫ్టీ పాటించండి మనము ఏమి చేయలేము కనుక అందరూ తప్పకుండా ఫైర్ సేఫ్టీని వినియోగించుకోవాలని అట్లాగే స్కూల్ విద్యార్థులకు చాలా మంచిగా క్లుప్తంగా చెప్పి కొన్ని ప్రశ్నలు కూడా వాళ్లకు ఇండివిజువల్గా అడిగి తెలుసుకున్నారు వాళ్ళు అగ్ని ప్రమాదం చిన్నది కానీ పెద్దది గాని చిన్నగా ఉన్నప్పుడు దాని అరికట్టే వలెను అది ఎక్కడైనా సంభవించని ముఖ్య సలహా ఇచ్చారు కనుక చిన్నగా ఉన్నప్పుడు అగ్ని ప్రమాదాన్ని కట్ ఆఫ్ చేయవలెను కోరినారు అలాగే జిల్లా అగ్నిమాపక అధికారి నిజాంబాద్ సిపి కి మా అగ్గిమాపక వారోత్సవాలకు క్లోజింగ్ కార్యక్రమానికి వచ్చినందుకు వారికి చాలా చాలా ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నిజామాబాద్ అధికారి సీపీ నర్సింగ్ రావు మరియు మా యొక్క తోటి సిబ్బంది వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా డీ.ఏ.ఫో టి. పరమేశ్వర్, పి నర్సింగ్ రావ్ ఫైర్ ఆఫీసర్ ఆర్మూర్, ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ ఐ ఎన్ డి ఏ ఎల్, ఫైర్ ఆఫీసర్ విక్రమ్ పాల్గొన్నారు.

# భిక్కనూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతకాల ఫోర్జరీ...!

**- ఈ పంచాయతీ వెబ్సైటును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలేవి... ?**

**- దోమకొండ మండల కేంద్రంలోని ఓ దస్తావేజులేఖరే ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు...?**

**- గతంలో రాజంపేట మండల కేంద్రంలో జరిగిన తప్పును తప్పుదోవ పట్టించిన దస్తావేజులేకరీ...!!**

**- ఆర్టిఐ తో నిజాలు వెలుగులోకి..!**

**- దోమకొండ సబ్ రిజిస్టర్ లో జరిగే అవకతవకలపై ఏసీబీ అధికారుల ఆరా...?**

కామారెడ్డి , ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిక్కనూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి అసెస్మెంట్ నెంబర్ వేసుకొని తద్వారా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీని అంతటికీ కారణం దోమకొండ మండల కేంద్రంలోని దస్తావేజులేఖరే ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు ఉన్నప్పటికీ ఆ సంబంధిత దస్తావేజులేఖరి తన పలుకుబడిని ఉపయోగించి అధికారులను తప్పుదోవ పట్టించి ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో ఇప్పటికీ పంచాయతీ వెబ్సైట్ను అనధికారికంగా వాడుకుంటున్నట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులు మాత్రం పూర్తిస్థాయి విచారణ చేయడంలో విఫలమవుతున్నారు. గతంలో రాజంపేట గ్రామంలో ముగ్గురు కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమిని వారికి తెలియకుండా వారి కుటుంబ సభ్యులకు చెందిన ఒకరి పేరు పైనే అసెస్మెంట్ నెంబర్ వేసి అక్రమంగా పంచాయతీ వెబ్సైట్లోకి ప్రవేశించి అందులో ఆ నెంబర్ను వేయడంతో సంబంధిత రిజిస్టర్ అతని పేరు పైన భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. సదరు కుటుంబ సభ్యులు గొడవ చేయడంతో అధికారులు కలగజేసుకొని వారి మధ్య రాజీ కుదిరించే ప్రయత్నించడంతో ఆ ప్రయత్నం విఫలమైంది దీంతో సంబంధిత బాధ్యులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు అని సమాచారం. ఇటీవల బిక్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శికి సమాచారం లేకుండా రెండు అసెస్మెంట్ నెంబర్లు పంచాయతీ సంతకం ఫోర్జరీ చేసి, ఇంటి నెంబర్, 3- 89/2/%ూ%, అసెస్మెంట్ నెంబర్,883,సృష్టించి అక్రమంగా ఈ పంచాయతీ వెబ్సైట్లోకి ప్రవేశించి డాక్యుమెంట్ నెంబర్ 312/2024, లో497.77 గజాల స్థలాన్ని తేదీ 22 జనవరి 2024న రిజిస్ట్రేషన్ చేశారు. దీంతోపాటు అదే సమయంలో అసెస్మెంట్ నెంబర్ దానిని పెట్టి డాక్యుమెంట్ నెంబర్ 311/2024, 470.30 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారు. ఒక అసెస్మెంట్ నెంబర్ పై ఒకేసారి రిజిస్ట్రేషన్ చేయవలసి ఉండగా సంబంధిత రిజిస్టర్ మాత్రం ఒక అసెస్మెంట్ నెంబర్తో, ఒకే ఇంటి నెంబర్ పై రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంపై సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా తాము అట్టి అసెస్మెంట్ నెంబర్లను జారీ చేయలేదన్నారు. ఈ విషయంపై సంబంధిత రిజిస్టర్ ను వివరణ కోరగా ఈ పంచాయతీ వెబ్సైట్లో ఆ నెంబరు ఉండడంతోనే తాను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. వీటి అన్నిటిని ఆధారంగా చేసుకుని జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు.

**కోట్లకు పడగలెత్తిన ఆ దస్తావేజులేకరి..?**

ఆ దస్తావేజులేఖరీ సామాన్య స్థాయి నుండి కోట్లకు పడగలెత్తడంతో పలువురు ఆ దస్తావేజు లేఖరిపై దృష్టి పెట్టగా పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. రాజంపేట, భిక్కనూర్ లతోపాటు ఇటీవల వెలుగు చూసినా దోమకొండ గ్రామంలో జరిగిన తప్పుడు అసెస్మెంట్ నెంబర్ రిజిస్ట్రేషన్ ప్రధాన సూత్రధారి ఆ దస్తావేజులేఖరి అని ఆ చుట్టుపక్కల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సరియైన విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాలపై పత్రికల్లో ప్రచురితం కాగా ఏసీబీ అధికారులు దోమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి అధికారుల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది.